దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



సురేష్ కమ్యూనికేషన్స్ CSC
పాన్ కార్డు, పాస్‌పోర్టు
ఎ.ఎన్.యం రిజిస్ట్రేషన్, & రెన్యూవల్
డ్రైవింగ్ లైసెన్స్ స్లాట్ బుకింగ్స్
రైల్వే టికెట్లు బస్ టిక్కెట్లు రిజర్వేషన్
మనీ ట్రాన్స్‌ఫర్, మనీ విత్‌డ్రా
బైక్, కారు, ఆటో, ఇన్సూరెన్స్
ఆర్.టి.ఎ సర్వీసెస్
ఆన్‌లైన్ జాబ్ & ఎగ్జామ్ అప్లికేషన్స్
ఐ.యన్.యం, ఐ.ఎస్సీ
లైఫ్ సర్టిఫికెట్లు
డోర్ నెం. 14-5-16, లేపాక్షి ఎదురుగా, గాంధీనగర్, విజయవాడ - 03



| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 120 | ది. 12-8-2026 | బుధవారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 120 | Date : 12-8-2026 | Wednesday | Pages : 8 | Rs.1/- |


## డిసెంబర్‌లో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' భారీ పెట్టుబడులే లక్ష్యం

### సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం

- గతేడాది వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై నివేదిక కోరిన సీఎం
- వ్యాపార ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక
- హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్ష
- రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని ఆదేశం



**హైదరాబాద్,ఆగస్టు 11 (వార్తాప్రభ) :** తెలంగాణకు భారీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా డిసెంబరులో 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్' నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవుతోంది. సదస్సును అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్వహించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. గత ఏడాది సదస్సు ద్వారా వచ్చిన పెట్టుబడులు, సాధించిన పురోగతిపై సమగ్ర నివేదిక సమర్పించాలని సూచించారు. గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లపై సీఎం ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. సదస్సు ద్వారా ప్రపంచస్థాయి పెట్టుబడులను తెలంగాణకు తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. వివిధ వ్యాపార రంగాలకు చెందిన ప్రముఖులను సదస్సులో సత్కరించేలా ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. సంస్థాగత ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని సూచించారు. గత ఏడాది సదస్సు తర్వాత తెలంగాణకు వచ్చిన పెట్టుబడులు, వాటి పురోగతిపై వివరాలతో నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను పరిగణనలోకి తీసుకుని మరిన్ని పెట్టుబడులు సాధించేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఇదే సమావేశంలో హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-2 పనులపైనా సీఎం సమీక్షించారు. పాతబస్తీలో ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట వరకు 7.5 కిలోమీటర్ల మార్గంలో రోడ్డు విస్తరణ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మెట్రో పనులకు టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని సూచించారు. పెండింగ్ భూసేకరణను పూర్తి చేసి విస్తరణ ప్రణాళికలను ఖరారు చేయాలని చెప్పారు. హైదరాబాద్ మెట్రోలో పెరుగుతున్న ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా అదనపు కోచ్‌లు సమకూర్చుకోవాలని అధికారులను ఆదేశించారు. పాతబస్తీ మెట్రో మార్గంలో అనుసరించాల్సిన సాంకేతికతపై ఢిల్లీ మెట్రో అధికారులతో సంప్రదించాలని సూచించారు.

## 3.43 కోట్ల మందికి 'స్మార్ట్' ఆహార భద్రత

- ఆగస్టు 15న సంగారెడ్డి నుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సీఎం రేవంత్ శ్రీకారం
- రాష్ట్రవ్యాప్తంగా 33 జిల్లాల్లో ఏకకాలంలో కార్యక్రమాలు
- 1.06 కోట్ల కార్డులు.. ప్రతి లబ్ధిదారుడికి నెలకు 6 కిలోల ఉచిత సన్నబియ్యం
- 2025 జనవరి 26 నుంచి కొత్తగా 16.32 లక్షల ఆహార భద్రత కార్డులు
- ఏర్పాట్లలో ఎక్కడా లోటు ఉండొద్దు: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 11 (వార్తాప్రభ) :** తెలంగాణలో ఆహార భద్రతకు ఇక 'స్మార్ట్' రూపం రానుంది. రాష్ట్రవ్యాప్తంగా 3.43 కోట్ల మంది లబ్ధిదారులకు సంబంధించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి స్వాతంత్ర్య దినోత్సవమైన ఆగస్టు 15న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టనున్నారు. సంగారెడ్డిలో జరిగే రాష్ట్రస్థాయి కార్యక్రమంలో ముఖ్యమంత్రి ఈ ప్రక్రియను లాంఛనంగా ప్రారంభించనుండగా, అదే రోజు రాష్ట్రంలోని 33 జిల్లా కేంద్రాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ఏర్పాట్లపై మంగళవారం పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, పౌర సరఫరాల సంస్థ డైరెక్టర్ రోహిత్ సింగ్ తదితర ఉన్నతాధికారులతో మంత్రి సమీక్ష నిర్వహించారు. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌తోనూ మాట్లాడి ముఖ్యమంత్రి పర్యటన, బహిరంగ సభ ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,06,28,092 ఆహార భద్రత కార్డుల ద్వారా 3.43 కోట్ల మంది లబ్ధిదారులు ఆహార భద్రత పరిధిలో ఉన్నారని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. ప్రతి అర్హుడైన లబ్ధిదారుడికి నెలకు ఆరు కిలోల సన్నబియ్యాన్ని ఉచితంగా ప్రభుత్వం అందిస్తోందన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ప్రవేశంతో ప్రజా పంపిణీ వ్యవస్థలో పారదర్శకత, సామర్థ్యం, లబ్ధిదారుల సౌలభ్యం మరింత పెరుగుతాయని చెప్పారు.

**ఏడాదిన్నరలో 16.32 లక్షల కొత్త కార్డులు...** 2025 జనవరి 26 నుంచి ఇప్పటి వరకు 16,32,810 కొత్త ఆహార భద్రత కార్డులను జారీ చేసి, వాటి ద్వారా 61,08,544 మంది లబ్ధిదారులకు ఆహార భద్రత కల్పించినట్లు మంత్రి వెల్లడించారు. ఆగస్టు 2026 నాటికి రాష్ట్రంలో మొత్తం ఆహార భద్రత కార్డుల సంఖ్య 1.06 కోట్లకు చేరిందన్నారు. తెలంగాణలో ఆహార భద్రత కార్యక్రమం ఏ స్థాయిలో కొనసాగుతోందో ఇందుకు ప్రభుత్వం చేస్తున్న వ్యయమే నిదర్శనమన్నారు. రేషన్ బియ్యం కోసం ఏటా సుమారు రూ.14 వేల కోట్లు, రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు మరో రూ.20 వేల కోట్ల వరకు ప్రభుత్వం వెచ్చిస్తోందని తెలిపారు.

**లబ్ధిదారుడికి ఇబ్బంది కలగొద్దు..** సంగారెడ్డి కార్యక్రమాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల తరలింపు, సీటింగ్, భద్రత, కార్డుల పంపిణీతో పాటు ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన ప్రతి అంశాన్ని ముందుగానే పకడ్బందీగా ప్రణాళిక చేయాలన్నారు. కార్యక్రమానికి సంబంధించిన మినిట్-టు-మినిట్ షెడ్యూల్ సిద్ధం చేసి నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. సమాజంలోని వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహించే వాస్తవ లబ్ధిదారులను గుర్తించి ముఖ్యమంత్రి చేతుల మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు అందించాలని చెప్పారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా కార్డుల పంపిణీలో లబ్ధిదారుల గుర్తింపును ధ్రువీకరించి, పూర్తి పారదర్శకతతో కార్డులు అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగిలిన జిల్లాల్లో నిర్వహించే కార్యక్రమాలకు సంబంధించి కలెక్టర్లకు స్పష్టమైన మార్గదర్శకాలు పంపాలని, అవసరమైన వ్యయంపై ముందుగానే స్పష్టత ఇవ్వాలని పౌర సరఫరాల శాఖ అధికారులకు సూచించారు.


**IN THE COURT OF I ADDL., CIVIL JUDGE (JUNIOR DIVISION) AT VIJAYAWADA**

O.S.NO. 945 / 2024

BETWEEN:-
IDBI BANK LTD.
GOVERNORPET BRANCH,
VIJAYAWADA REPTD.
BY ITS DEPUTY GENERAL
SHAILAJA SEROLLA
---------PLAINTIFF
AND
PULIPATI RATNA KUMAR,
PROP :
M/S. MICRON SERVICES AND TECHNOLOGIES, VIJAYAWADA
---------DEFENDANT

TO
**Defendant:-** Pulipati Ratna Kumar S/o. Rambabu, Prop: M/s. Micron Services and Technologies, residing at D.No.36-9-16/1, Sivaram Nivas, Water Tank Road, Labbipet, Vijayawada, within the Jurisdiction of JCJC, Vijayawada.

Please take Summons that the above Suit is filed against you and the same is posted on 12-08-2026 for your appearance.

Therefore you are hereby directed to appear on 12-08-2026 at 10.30 A.M, either in Person or through your Advocate before the Honourable Court and in default the matter will be decided exparte.

**(BY ORDER OF THE HONOURABLE COURT)**

**MD. HAYAD** B.Com., B.L.,
**MD ABDUL RAHEEM**
ADVOCATES
Ramalayam Street,
Naidupeta, Krishnalanka,
Vijayawada-13
Cell No.9440174135



**పబ్లిక్ నోటీసు**

నా క్లయింటు పునాది పాడు కాపురస్థుడు వీర్ల సముద్రయ్య గారి కుమారుడు వెంకటేశ్వరరావు గారి సంజాయిషీ మేర ఇచ్చు ప్రకటన ఏమనగా... నాక్లయింటు యాదిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని కర్ణాటక రాష్ట్రం Davangere జిల్లా, 2వ స్టేజ్, డోర్ నెం.515/8, విద్యానగర (P.O) కాపురస్థులు నర్రా ఆంజనేయ చౌదరి గారి కుమారుడు నర్రా కృష్ణా రావు గారి వద్దనుండి కొనుగోలు చేయు నిమిత్తమై ఒప్పందం కుదుర్చు కొనియున్నారు. సదరు ఆస్తి నర్రా కృష్ణారావు గారు మరియు వీరి అన్నదమ్ములు కలిసి రిజిస్టర్డు దస్తావేజు నెం.1731/1971రు ద్వారా 1971సం.లో పార్టీషన్ చేసుకొనియున్నారు. దర్మిలా వీరి తండ్రి గారైన ఆంజనేయ చౌదరి గారు తనకు గల మరికొంత ఆస్తిని రిజిస్టర్డు వీలునామా నెం. 4/2017రు ద్వారా 2017సం.తన కుమారులైన నర్రా కృష్ణారావు వగైరాలకు సంక్రమింపజేసిన తదుపరి సదరు కృష్ణారావు గారి అన్నదమ్ములు అందరూ కలిసి కృష్ణారావు గార్కి పవర్ ఆఫ్ ఆటార్నీ ఇచ్చియున్నారు. కావున అట్టిఆస్థి పైఎవరికైనా వారసత్వపు హక్కులు గానీ, ఇతరత్రా ఏవిధమైన లావాదేవీలు గానీ, క్లయిములు గానీ వున్న యెడల 7 రోజుల లోపు వ్రాత పూర్వకముగా తెలుపగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు పరిగణలోకి తీసుకొనబడవు.

**షెడ్యూలు :**

కృష్ణా జిల్లా, పామర్రు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పామర్రు మండలం, జమీగొల్వేపల్లి గ్రామ ఏరియా R.S. No. 38-4రు, R.S. No. 40-2రు మరియు R.S. No. 40-3రు నందు గల మొత్తం య. 3.10 సెంట్లు మాగాణి భూమికి గల హద్దులు : **తూర్పు :** కాట్రగడ్డ నాగేశ్వరరావు, **పడమర :** కాట్రగడ్డ నరేష్ వగైరాలు, **దక్షిణం :** త్రిపురనేని రామచంద్రరావు, **ఉత్తరం :** డొంక.

**శ్రీపతి బాల సుబ్రహ్మణ్యం,** న్యాయవాది
**సెల్ : 9505027579. మచిలీపట్నం, ది.10.08.2026**



**పబ్లిక్ నోటీసు**

నా క్లయింటు పునాది పాడు కాపురస్థులురాలు శ్రీపతి సురేష్ గారి భార్య సుజాత గారి సంజాయిషీ మేర ఇచ్చు ప్రకటన ఏమనగా... నాక్లయింటు యాదిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిని కర్ణాటక రాష్ట్రం Davangere జిల్లా, 2వ స్టేజ్, డోర్ నెం. 515/8,విద్యానగర (P.O) కాపురస్థులు నర్రా ఆంజనేయ చౌదరి గారి కుమారుడు నర్రా కృష్ణారావు గారి వద్ద నుండి కొనుగోలు చేయు నిమిత్తమై ఒప్పందం కుదుర్చుకొనియున్నారు. సదరు ఆస్తి నర్రా కృష్ణా రావు గారు మరియు వీరి అన్నదమ్ములు కలిసి రిజిస్టర్డు దస్తావేజు నెం. 1731/1971రు ద్వారా 1971సం.లో పార్టీషన్ చేసుకొనియున్నారు. దర్మిలా వీరి తండ్రి గారైన ఆంజనేయ చౌదరి గారు తనకు గల మరికొంత ఆస్తిని రిజిస్టర్డు వీలునామా నెం. 4/2017రు ద్వారా 2017సం.తన కుమారులైన నర్రా కృష్ణారావు వగైరాలకు సంక్రమింపజేసిన తదుపరి సదరు కృష్ణారావు గారి అన్నదమ్ములు అందరూ కలిసి కృష్ణారావు గార్కి పవర్ ఆఫ్ ఆటార్నీ ఇచ్చియున్నారు. కావున అట్టిఆస్థి పై ఎవరికైనా వారసత్వపు హక్కులు గానీ, ఇతరత్రా ఏవిధమైన లావాదేవీలు గానీ, క్లయిములు గానీ వున్న యెడల 7 రోజుల లోపు వ్రాతపూర్వకముగా తెలుపగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములు పరిగణలోకి తీసుకొనబడవు.

**షెడ్యూలు :**

కృష్ణా జిల్లా, పామర్రు సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, పామర్రు మండలం, జమీగొల్వేపల్లి గ్రామ ఏరియా R.S. No. 38-4రు మరియు R.S. No. 39రు నందు గలమొత్తం య. 4.98 సెంట్లు మాగాణి భూమికి గల హద్దులు : **తూర్పు :** కాట్రగడ్డ నాగేశ్వరరావు, **పడమర :** కాట్రగడ్డ నరేష్ వగైరాలు, **దక్షిణం :** త్రిపురనేని రామచంద్రరావు, **ఉత్తరం :** డొంక.

**శ్రీపతి బాల సుబ్రహ్మణ్యం,** న్యాయవాది
**సెల్ : 9505027579. మచిలీపట్నం, ది.10.08.2026**


## ప్రజల భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్

### రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్
### ఆర్టీజీఎస్ నుంచి చేపట్టిన వివిధ శాఖల సమీక్షలో సీఎం చంద్రబాబు




**అమరావతి, ఆగస్టు 11 (వార్తాప్రభ) :** ప్రతి ఒక్కరి భాగస్వామ్యంతో పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమాన్ని చేపట్టాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూచించారు. మంగళవారం సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ కార్యక్రమంలో అధికారులు.. ఉద్యోగులు, ప్రజలు అంతా భాగస్వామ్యం కావాలి. ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత సులభంగా అందిస్తే జాతి నిర్మాణానికి సహకరించినట్టే. ప్రతి ఉద్యోగి.. ప్రతి అధికారి వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్య సాధనకు సహకరించాలి. పార్టనర్స్ ఇన్ నేషన్ బిల్డింగ్ అనేది ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి. దీన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి. రోడ్ డాక్టర్ పేరుతో జీరో పాత్ హోల్ మిషన్ టేకప్ చేయాలి. గుంతలు పడిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేపట్టేలా చర్యలు చేపట్టాలి. ఇప్పటికే కొన్ని చోట్ల ప్రయోగత్మకంగా చేస్తున్నారు. దీన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయాలి. ప్రభుత్వం మంచి పని చేస్తే ప్రజలు ఇన్ వాల్వ్ అవుతారనడానికి భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చిన స్పందనే నిదర్శనం. అలాగే వాస్తవాలను ప్రజలకు వివరించగలిగితే... ప్రభుత్వానికి ప్రజలే అండగా నిలుస్తారు. దీనికి కర్నూలులో డీఎస్సీ-2025 టీచర్లు చేపట్టిన కార్యక్రమమే ప్రత్యక్ష ఉదాహరణ. నెలవారీ ఆర్థిక ప్రగతి నివేదికపై సమీక్షించాం. జూలై నెలలో 10.70 శాతం వృద్ధిని నమోదు చేయగలిగాం. ఎల్ నినో ప్రభావం ఇప్పటి నుంచి ఎక్కువగా ఉండనుంది. ఇప్పుడే అసలు సమస్యలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. వీటిని అధిగమించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 16 రోజుల్లో 47.50 లక్షల ఇళ్లను సందర్శించిన టీడీపీ శ్రేణులు

- రోజూ 3 లక్షలకు పైగా కుటుంబాలతో మమేకమవుతున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు
- ప్రజా స్పందనతో మరింత ఉత్సాహంగా కొనసాగుతున్న 'ఇంటింటికీ తెలుగుదేశం'
- ఉత్తమ పనితీరు కనబరుస్తున్న ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జీలకు నారా లోకేష్ అభినందనలు



**అమరావతి,ఆగస్టు 11 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ఫలాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లే లక్ష్యంతో తెలుగుదేశం పార్టీ నిర్వహిస్తున్న "ఇంటింటికీ తెలుగుదేశం -- 2 ఏళ్ల నమ్మకం -- అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమం 16వ రోజూ రాష్ట్రవ్యాప్తంగా ఉత్సాహభరితంగా కొనసాగింది. ఇంటింటికీ వెళ్లి ప్రజలను నేరుగా కలుస్తూ, ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తున్న పార్టీ శ్రేణులకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోంది. 16వ రోజున రాష్ట్రవ్యాప్తంగా 3.25 లక్షల ఇళ్లను టీడీపీ నాయకులు, కార్యకర్తలు సందర్శించారు. దీంతో కార్యక్రమం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటివరకు 16 రోజుల్లో 47.50 లక్షల ఇళ్లకు టీడీపీ శ్రేణులు సందర్శించారు. ప్రతి రోజూ మూడు లక్షలకు పైగా కుటుంబాలను కలుస్తూ పార్టీ శ్రేణులు కార్యక్రమాన్ని వేగంగా ముందుకు తీసుకెళుతున్నారు. కూటమి ప్రభుత్వం చేపట్టిన ప్రజా సంక్షేమం, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పన, రైతు సంక్షేమం తదితర కార్యక్రమాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరిస్తున్నారు. 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో పాటు ప్రజలు కూడా స్వచ్ఛందంగా ఉత్సాహంగా భాగస్వాములవుతున్నారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో కార్యక్రమం పండుగ వాతావరణంలో కొనసాగుతోంది. కార్యక్రమ నిర్వహణలో చురుగ్గా ముందంజలో ఉన్న నియోజకవర్గాలపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నారు. ఉత్తమ పనితీరు కనబరుస్తున్న ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలను యువనేత అభినందించారు. ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని సూచించారు. ప్రజలతో మరింతగా మమేకమవుతూ కూటమి ప్రభుత్వం రెండేళ్లలో అందించిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలను ప్రతి కుటుంబానికి చేరవేసేలా 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని మరింత వేగంగా, సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లాలని నారా లోకేష్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## కన్నబిడ్డను కోల్పోవడం తల్లిదండ్రులకు తీరని వేదన: హోంమంత్రి వంగలపూడి అనిత

- విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం కుమార్తె అఫీఫా అకాల మరణం తీవ్రంగా కలచివేసింది
- ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగంను ఓదార్చి ధైర్యం చెప్పిన హోంమంత్రి
- డీసీపీ నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించిన వంగలపూడి అనిత



**విజయవాడ,ఆగస్టు 11 (వార్తాప్రభ) :** గుంటూరు జిల్లా, ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో విజయవాడ ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం కుమార్తె అఫీఫా (24) అకాల మరణం చెందడం అత్యంత విషాదకరమని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. మంగళవారం విజయవాడలోని ట్రాఫిక్ డీసీపీ షిరీన్ బేగం నివాసానికి వెళ్లిన హోంమంత్రి అనిత ఆమెను, కుటుంబ సభ్యులను స్వయంగా పరామర్శించారు. కన్నబిడ్డను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్న షిరీన్ బేగంను ఓదార్చి ధైర్యం చెప్పారు. చీరాల బీచ్‌కు వెళ్తున్న సమయంలో ఏటుకూరు బైపాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో అఫీఫా ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా కలచివేసిందని హోంమంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. 24 ఏళ్ల చిన్న వయసులోనే నిండు జీవితం ముగియడం అత్యంత బాధాకరమన్నారు. కన్నబిడ్డను కోల్పోవడం ఏ తల్లిదండ్రులకైనా తీరని వేదనని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రమాదం జరిగిన తీరును కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్న హోంమంత్రి, ప్రమాదంలో గాయపడిన వారి వివరాలపై కూడా ఆరా తీశారు. ఈ విషాద సమయంలో షిరీన్ బేగం, ఆమె కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని కోరారు. అఫీఫా అకాల మృతి పట్ల ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసిన హోంమంత్రి వంగలపూడి అనిత, షిరీన్ బేగం కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ అపారమైన దుఃఖాన్ని తట్టుకునే ధైర్యం, మనోస్థైర్యాన్ని భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## సెప్టెంబర్ 12న జాతీయ లోక్ అదాలత్

### -15వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి డి సత్యవతి వెల్లడి



**నూజివీడు,ఆగస్టు 11 (వార్తాప్రభ) :** మండల న్యాయ సేవాధికార సంస్థ నూజివీడు వారి ఆధ్వర్యంలో సెప్టెంబర్ నెల 12 వ తేదీ అనగా రెండవ శనివారము జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు నూజివీడు మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు 15వ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి డి. సత్యవతి గారు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేసుల పరిష్కారానికి సుముఖంగా ఉన్న కక్షిదారులు తమ న్యాయవాది ద్వారా ఇరు పార్టీలు హాజరు కావడం ద్వారా రాజీ కుదుర్చుకొని తద్వారా ఖర్చు,సమయం,ఆదా చేసుకోవచ్చు అని తెలిపారు. ఈ లోక్ అదాలత్ లో రాజీకి వీలున్న అన్ని క్రిమినల్ కేసులు,బ్యాంకు రికవరీ కేసులు,ఎక్సైజ్ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, మోటార్ యాక్సిడెంట్ కేసులు మొదలగునవి పరిష్కరించుకోవచ్చు అని తెలిపారు. ఇతర వివరములకు సందేహములకు నూజివీడు కోర్టు ప్రాంగణంలోని మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవలసిందిగా వారు తెలిపారు.

## మైలవరం పట్టణంలో అనుమతులు లేకుండా నడుపుతున్న కాలేజీ పై చర్యలు తీసుకోవాలి

- ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కొండిశెట్టి సురేష్
- ఎస్ఎఫ్ఐ నాయకులతో కలిసి తహశీల్దార్ అబ్దుల్ దరియ కి వినతిపత్రం అందజేసిన సురేష్


తాహశీల్దార్ కి వినతి పత్రం అందజేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**మైలవరం,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** మైలవరం పట్టణంలో అనుమతులు లేకుండా నడుపుతున్న కాలేజీ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం ఉదయం స్థానిక తహశీల్దార్ అబ్దుల్ దరియ కి మైలవరం ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కొండిశెట్టి సురేష్, అధ్యక్షులు ఆకుల దుర్గారావు, ఉపాధ్యక్షులు మణికుమార్, సిద్ధు తదితరులు వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మైలవరం పట్టణంలో ఎస్ఎఫ్ఐ పోరాటం ఫలితంగా బోర్డులు తొలగించిన ప్రైవేట్ కాలేజ్ యాజమాన్యం యూనిఫామ్స్, ఎగ్జామ్ ప్యాడ్స్, బిల్లులను రెస్పోనెన్స్ పేరుతో ఇస్తూ విద్యార్థుల ను, విద్యార్థులు తల్లిదండ్రులను మోసం చేస్తున్నారని అన్నారు. కార్పొరేట్ తరహాలో ఫీజులు వసూలు చేసేందుకు తల్లిదండ్రులకు గాళం వేసి దొంగ పాంప్లెట్లు ముద్రించి అడ్డగోలుగా వసూలు చేస్తున్నారని తెలిపారు. వీళ్లకు మైలవరంలో ఎటువంటి అనుమతులు లేవన్నారు. ఫ్రెషర్స్ డే పార్టీ పేరుతో రూ. 2.5 లక్షలు వసూళ్లు చేశారని ఆరోపించారు. దీనిపై ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారులు కూడా పట్టించుకోవడంలేదని అన్నారు. తక్షణమే జిల్లా కలెక్టర్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి స్పందించి ఎటువంటి అనుమతులు లేకుండా దొంగచాటు న నడుపుతున్న కాలేజీలపై చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాలేజీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

## ఘనంగా బిజెపి నేత అంగడాల సతీష్ జన్మదిన వేడుకలు..








**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** భారతీయ జనతా పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు,శ్రీ వేణుగోపాలస్వామి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు అంగడాల సతీష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగినాయి. రైల్వే స్టేషన్ దగ్గర రిక్షా కార్మికుల ఆధ్వర్యంలో రైతు బజార్ దగ్గర పండ్ల మార్కెట్ వర్తకుల ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ ఆఫీస్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా ఆక్వా బోర్డ్ స్టేట్ డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ పార్టీ సీనియర్ నాయకులు వలపర్ల వెంకటేశ్వరరావు లింగం చిట్టిబాబు ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు అంకమరాజు పట్టణ అధ్యక్షులు కోనేటి వెంకటేష్ రెండో పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ అధ్యక్షులు సాయి,ఎస్సీ ముఖ్య నాయకులు దేవరపల్లి చిన్న ఓబీసీ మూర్చ దానిగుల రాజా, మహిళా మోర్చా నాయకురాలు బుజ్జి, నాగ దుర్గ ,శ్రీమతి పుట్టి కోటేశ్వరమ్మ, రావూరి కోటేశ్వరరావు పట్టణ ఉపాధ్యక్షులు చందు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు. ఆక్వా బోర్డు డైరెక్టర్ గుత్తికొండ శ్రీ రాజబాబు మాట్లాడుతూ అందడం సతీష్ గారి బిజెపిలో ప్రయాణం ఏ బాధ్యత ఇచ్చిన తూచా తప్పకుండా పనిచేస్తూ భారతీయ జనతా పార్టీకి అహర్నిశలు కృషి చేస్తున్నారని పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తున్న అంగడాల. సతీష్ గారు నిండు నూరేళ్లు ఇలాంటి జన్మదినోత్సవాలు జరుపుకోవాలని వారి నాయకత్వంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం అవ్వాలని



ఆకాంక్షించారు. మచిలీపట్నం పార్లమెంట్ కన్వీనర్ సూరే .లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క కార్యకర్తతో బాధ్యతగా వ్యవహరిస్తూ పార్టీని బలోపేతం చేయటంలో కీలక పాత్ర పోషిస్తున్న అంగడాల సతీష్ జన్మదినోత్సవానికి కోటి దేవతలు ఆశీస్సులు అందించాలని నిండు నూరేళ్లు జన్మదినోత్సవాలు జరుపుకోవాలని అంకితభావం గల బిజెపి నాయకుడిగా అంగడాల సతీష్ ఎదిగారని వారి నాయకత్వంలో బిజెపికి గుడివాడలో జన్మదిన అభివృద్ధిగా ఎదుగుతుందని అందరితో కలిసి మెలిసి ఉంటూ అందరినీ కలుపుకుపోతున్నారని అన్నారు. లింగం చిట్టిబాబు మాట్లాడుతూ సతీష్ బిజెపిలో ఒక నికార్సైన కార్యకర్తగా నాయకుడిగా వ్యవహరిస్తూ మా అందరిని ముందుకు నడిపిస్తున్నారని భగవంతుని ఆశీస్సులతో భారతీయ జనతా పార్టీలో ఉన్నత పదవులు అధిరోహించాలని అలాంటి నాయకుడికి మనందరం సహకరించాలని అన్నారు. సీనియర్ నాయకులు గొల్లపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ అంగడి సతీష్ పార్టీలో అంచలంచెలుగా ఎదిగి ఈరోజు జిల్లా ఉపాధ్యక్షులుగా పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్నారని వారి నాయకత్వంలో పట్టణంలో బిజెపిని బలోపేతం చేయాలని కోరారు. అనంతరం పార్టీ ఆఫీసులో కేక్ కట్ చేసి అందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పుట్టినరోజు జరుపుకున్న శ్రీ అంగడాల సతీష్ మాట్లాడుతూ పార్టీలో ఎంత మంది అభిమానుల మధ్య నా జన్మదినోత్సవాన్ని జరగటం అదృష్టంగా భావిస్తూ మీ అందరి అభిమానాలు ఎల్లప్పుడూ ఉండాలని మీ అందరి సహకారంతో పార్టీని కలిసిమెలిసి బలోపేతం చేద్దామని నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మీ అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని పార్టీలో ఏ బాధ్యత ఇచ్చిన ఒక కార్యకర్తగా వ్యవహరిస్తానని ఇప్పటివరకు సహకరించిన పార్టీ సహచర నాయకులు మిత్రులకు ధన్యవాదాలు ఇకముందు కూడా అందరం కలిసి పార్టీని రేపు స్థానిక ఎన్నికలలో గెలుపే ధ్యేయంగా పనిచేద్దామని ఆకాంక్షించారు.

## ఐడియాస్ సేవా సంస్థ లో నాల్గా వారి పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం..



**తిరువూరు,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** రాజుపేట బస్టాండ్ ఔట్ గేట్ దగ్గర గల ఐడియాస్ సేవా సంస్థ ప్రాంగణము లో, నాల్లా లక్ష్మీ గారి పుట్టిన రోజు సందర్భంగా వారి భర్త నాల్లా భరత్ బాబు, నాల్లా గాంధీ ఫర్టిలైజర్ మరియు పెస్టిసైడ్స్ షాప్ వారు, ఐడియాస్ పిల్లలకు అన్నదానం చేసినారు. అలాగే ఈ రోజు నాల్లా జితేష్ మరియు జావాజీ సుగుణవతి వర్ధంతి సందర్భంగా ఐడియాస్ పిల్లలు వారి ఆత్మ శాంతి కోసం ప్రార్థన చేసినారు. ఐడియాస్ డైరెక్టర్ అవ్వారి శౌరి, అన్నదాతలకు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రభుత్వ పథకం ప్రతి ఒక్కరికి అందించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- ఎన్టీఆర్ జిల్లా టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి ఆకుల రాధాకృష్ణ



**విస్సన్నపేట,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వికాస్ మెయిన్ క్యాంపస్ నందు ప్రభుత్వ పరంగా ఆధార్ సేవలను అందించే కేంద్ర0ను ఎన్టీఆర్ జిల్లా టిడిపి టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల రాధాకృష్ణ పర్యవేక్షించారు. మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ పథకానికి ఆధారం ఆధార్ కార్డు అన్న సంగతి అందరికీ తెలిసిందేనని ఆధార్ తప్పొప్పులు చేర్పులు మార్పులు చేసుకోవడం ప్రతి ఒక్కరి విధి అని ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరికి అందించే లక్ష్యంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలను ముందుకు తీసుకుని వెళ్లే ఉద్దేశంతో ఆధార్ సేవలను ప్రజల వద్దకు పాలన అన్న చందంగా విద్యార్థుల ఉన్న విద్యాసంస్థల వద్దకే ఆధార్ సెంటర్ లు తేవటం కూటమి ప్రభుత్వ మహోన్నత అవకాశమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వికాస్ విద్యా సంస్థల టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

## పాఠశాలలకు మానవతా చేయూత





**హనుమాన్‌జంక్షన్, ఆగష్టు 11 (వార్తాప్రభ) :** విద్యార్థుల సౌకర్యార్థం మానవతా హనుమాన్‌జంక్షన్ శాఖ ఆధ్వర్యంలో పాఠశాలలకు వివిధ సామగ్రిని అందజేశారు. మానవతా కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రేయపురం ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ పొయ్యిని, పెరికిడు ప్రాథమిక పాఠశాలకు 20 భోజన ప్లేట్లు, 20 టిఫిన్ ప్లేట్లు, 20 టీ గ్లాసులు, 20 చెంచాలను అందించారు. అదేవిధంగా గంటా సత్యనారాయణ, ఇందిరాదేవి దంపతులు పెరికిడు ప్రాథమిక పాఠశాల లైబ్రరీకి పెద్ద బాలశిక్ష పుస్తకాన్ని అందజేశారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి పాఠశాలలకు అవసరమైన సామగ్రిని అందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మానవతా రాష్ట్ర కన్వీనర్ మారుబోయిన కోటేశ్వరరావు, అధ్యక్షురాలు ఇందిరాదేవి, కార్యదర్శి గణేష్, ట్రెజరర్ వెంకటస్వామి, కన్వీనర్ సత్యనారాయణ, డైరెక్టర్లు రామచంద్రరావు, చలం, సుబ్బారావు, సుబ్బాచారి, నరసింహారావు, ఉపాధ్యాయులు ధనశ్రీ, ప్రసాద్, పెరికిడు ప్రముఖులు నక్క బాబు తదితరులు పాల్గొన్నారు.

## వన్-వే ట్రాఫిక్ కు మైలవరం పట్టణ వ్యాపారస్తు లు సహకరించాలి-సిఐ కె.కిషోర్ బాబు

### చాంబర్ ఆఫ్ కామర్స్‌తో పోలీసులు సమీక్షా సమావేశం



**మైలవరం,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** వన్-వే ట్రాఫిక్ కు మైలవరం పట్టణ వ్యాపారస్తులు సహకరించాలని సిఐ కె.కిషోర్ బాబు పేర్కొన్నారు. మైలవరం పట్టణంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని నియంత్రించడం, ప్రజలకు సురక్షితమైన మరియు సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించడమే లక్ష్యంగా మంగళవారం నుంచి వన్-వే ట్రాఫిక్ విధానం అమలు చేస్తున్న నేపథ్యంలో, మైలవరం సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు ఎస్ఐ సుధాకర్ తో కలిసి మంగళవారం మైలవరం చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్న అంశాలపై సమగ్రంగా చర్చించారు. ముఖ్యంగా లోడింగ్, అన్‌లోడింగ్, రోడ్డు పక్కన వాహనాల పార్కింగ్, షాపుల ముందు వస్తువుల ఏర్పాటు, రహదారు లపై చెత్త పారవేయడం వంటి అంశాలపై వ్యాపారులకు స్పష్టమైన సూచనలు చేశారు.

**లోడింగ్--అన్‌లోడింగ్‌కు నిర్దిష్ట సమయాలు :** పట్టణంలోని అంతర్గత రహదారుల్లో భారీ వాహనాల ద్వారా సరుకు లోడింగ్--అన్‌లోడింగ్ కార్యకలాపాలు క్రింది సమయాల్లో మాత్రమే నిర్వహించాలని పోలీసులు వ్యాపారులు, వాహన యజమానులకు సూచించారు. ఉదయం 11:00 గంటల నుంచి మధ్యాహ్నం 3:00 గంటల వరకు అలాగే రాత్రి 10:00 గంటల తరువాత నుంచి మరుసటి రోజు ఉదయం 6:00 గంటల వరకు మాత్రమే లోడింగ్--అన్‌లోడింగ్ జరగాలని సూచించారు. నిర్దేశిత సమయాలు మినహా ఇతర సమయాల్లో లోడింగ్--అన్‌లోడింగ్ కోసం భారీ వాహనాలను పట్టణంలోని అంతర్గత రహదారుల్లోకి అనుమ తించడం జరగదని అన్నారు.

**రెగ్యులర్ పార్సిల్ వాహనాలకు వెసులుబాటు:** ప్రతిరోజూ క్రమం తప్పకుండా వచ్చే సాధారణ పార్సిల్/డెలివరీ వాహనాలు, ప్రస్తుతానికి తదుపరి నిర్ణయం తీసుకునే వరకు, ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం కలిగించకుండా, అవసరమైన చోట మాత్రమే స్వల్ప సమయం నిలిపి సరుకును డెలివరీ చేసి వెళ్లే విధంగా యథావిధిగా రాకపోకలు సాగించవచ్చు అని పోలీసులు వ్యాపారస్తులకు తెలియజేశారు. అయితే ఇటువంటి వాహనాలను ప్రధాన రహదారిపై ఎక్కువసేపు నిలిపి ఉంచడం లేదా ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే విధంగా కార్యకలా పాలు నిర్వహించడం అనుమతించబడదని స్పష్టం చేశారు.

**ప్రధాన రహదారులపై ఆక్రమణలకు తావులేదు:** ముఖ్యంగా సరుకులను రోడ్డుపై ఏర్పాటు చేయకూడని, వాహనాలను ఇష్టానుసారంగా ప్రధాన రహదారిపై పార్కింగ్ చేయకూడదని,లోడింగ్--అన్‌లోడింగ్ కోసం రోడ్డును ఆక్రమించ కూడదన్నారు. అలాగే షాపుల ముందు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించే విధంగా వస్తువులు ఏర్పాటు చేయడం,తమ షాపుల ముందు ఇతరులు తోపుడు బండ్లు, స్టాళ్లు లేదా ఇతర వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తూ ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించకుండా చూడాలన్నారు.

**రాత్రి 9 గంటల తర్వాత చెత్త సేకరణకు ప్రత్యేక ఏర్పాట్లు:** రాత్రి 9:00 గంటల తరువాత వ్యాపార ప్రాంతాల్లో చెత్తను సేకరించేందుకు ప్రత్యేక వాహనం ఏర్పాటు చేయనున్నట్లు మైలవరం గ్రామ పంచాయతీ అధికారులు సమావేశంలో తెలియజేశారు. వ్యాపారులు తమ షాపుల నుంచి వెలువడే చెత్తను రోడ్లపై, ఫుట్‌పాత్‌లపై లేదా ఇతర బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, చెత్త సేకరణ వాహనం వచ్చిన తరువాత మాత్రమే ఆ వాహనంలో వేయాలని సూచించా రు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో అందరూ భాగస్వామ్యం కావాలని గ్రామ పంచాయతీ అధికారులు కోరారు.

**వన్-వే ట్రాఫిక్ విధానానికి ప్రజలు సహకరించాలి:** మైలవరం పట్టణంలో ప్రజల సౌకర్యం, రహదారి భద్రత మరియు ట్రాఫిక్ రద్దీ నియంత్రణ కోసం చేపట్టిన వన్-వే ట్రాఫిక్ విధానానికి వాహనదారులు సహకరించాలని పోలీసులు కోరారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో వీల్ క్లాంపింగ్ మరియు జరిమానా విధించడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రజల సహకా రంతోనే మైలవరం పట్టణంలో ట్రాఫిక్ అంతరాయం లేని, సురక్షితమైన మరియు క్రమబద్ధమైన రవాణా వ్యవస్థను ఏర్పాటు చేయడం సాధ్యమవుతుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ కిషోర్ బాబు కొత్తూరి తెలియజేశారు.

## ఆధార్ సెంటర్ పర్యవేక్షణలో విస్సన్నపేట ఎంపీడీవో చిన్న రాట్నాలు





**విస్సన్నపేట,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో ప్రభుత్వ పథకాలన్నీ విద్యార్థులకు మరియు వారి కుటుంబాలకు అందించే లక్ష్యంగా ఆధార్ సెంటర్ లను నిర్దిష్టమైన తేదీలలో విద్యాసంస్థలలో ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపీడీవో చిన్న రాట్నాలు తెలియజేశారు. మంగళ,బుధ వికాస్ జూనియర్ కాలేజీ, గురు శుక్ర వారాలలో శ్రీ శ్రీ విద్యాసంస్థలో 17, 18 తేదీలలో శ్రీ సిద్ధార్థ 19, 20 తేదీలలో డీకేఎంపి కాలేజీ విస్సన్నపేట ఆధార్ కేంద్రాలు సేవలందిస్తాయన్నారు. వికాస్ ఇంటర్మీడియట్ టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తో ఎంపీడీవో మాట్లాడుతూ ఆధార్ కేంద్రంలో అప్డేట్ అయిన సమాచారం కళాశాల లాగేందుకు వస్తుందని సంబంధిత సమాచారాన్ని కళాశాల ప్రిన్సిపాల్ అప్డేట్ చేస్తేనే మార్పు చేసిన సమాచారం యాక్టివేట్ అవుతుంది అన్నారు. సమిష్టి కృషి తో అందరి ఎదుగుదలకు సమస్యల పరిష్కారానికి కృషి చేద్దామని ఎంపీడీవో చెప్పారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామమోహన్ వికాస్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కొండలరావు పాల్గొన్నారు.

## శబ్దకాలుష్య కారక సైలెన్సర్లు ధ్వంసం

- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి
- కాకినాడ ఎస్పీ బిందు మాధవ్





**కాకినాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** శబ్ద తీవ్రతను అధిక స్థాయిలో కలుగజేస్తూ న్యూసెన్స్ చేస్తూ మార్పు చేసిన సైలెన్సర్లను అమర్చిన వాహనాలపై అపరాధ రుసుం విధించి సైలెన్సర్లు ధ్వంసం చేశామని కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ పేర్కొన్నారు. మంగళవారం కాకినాడ భానుగుడి దగ్గరలో ఉన్న ట్రాఫిక్ టు పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ మోటార్ వెహికల్ యాక్ట్ ప్రకారం అధిక శబ్దం కలిగించే సైలెన్సర్లో కలిగి ఉన్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. 60 డిసిమల్ దాటి శబ్దం రావడం వలన ఆ శబ్ద కాలుష్యాన్ని కలుగచేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్న వారిని ఉపేక్షించేది లేదన్నారు. మరియు ఆ శబ్ద కాలుష్యానికి చెవుడు వచ్చే ప్రమాదం ఉందన్నారు. వాహనదారులకు మరియు పాదదారులకు గుండెకు సంబందించిన రోగాలు రావడం,ఇతర అనారోగ్య సమస్యలు కలుగచేస్తూ ఇతర వాహనదారులు, ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న మాడిఫైడ్ సైలెన్సర్లు వినియోగిస్తున్న వాహన దారులపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి మాడిఫైడ్ సైలెన్సర్లు కలిగిఉన్న వాహనాలను గుర్తించి, సదరు వాహన దారులకు జరిమానాలు విధిస్తున్నట్లు ఎస్పీ బిందు మాధవ్ తెలిపారు. అలాగే మోటారు వాహన చట్టం ప్రకారము శబ్దకాలుష్యశీ కలిగించే సైలెన్సర్లు కలిగి ఉన్న వాహణదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వాహనాలకు అమర్చిన సుమారు రూ. 22,50,000/-లు విలువ చేసే 540 మాడిఫైడ్ సైలెన్సర్లను వాహనముల నుండి తొలగించి మాడిఫైడ్ సైలెన్సర్లను జప్తు చేసారు. 2025 సంవత్సరములో 169 కేసులకు గాను 2,20,500 రూపాయలు అపరాధ రుసుము మరియు 2026 సంవత్సరములో 841 కేసులకు గాను 12.61,605 రూపాయలు అపరాధ రుసుము, రెండు సంవత్సరములకు గాను మొత్తము 1010 కేసులకు గాను 14,82,105 రూపాయలు అపరాధ రుసుము విధించారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ ఎం కిషోర్ కుమార్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ శ్రీనివాసరావు, ట్రాఫిక్ టు సిఐ డి రామారావు, ట్రాఫిక్-1సీఐ ఎన్ రమేష్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

## మచిలీపట్నం నుండి ఏటి మొండి పల్లిపాలెం కు ఆర్టీసీ బస్సు సౌకర్యం - గ్రామస్తుల హర్షం

**కృత్తివెన్ను,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అలాగే ఎంపీ బాలసౌరి కృషితో ఏటి మొండిపల్లిపాలెం టు మచిలీపట్నం బస్సు రావడం జరిగింది అని మరియు కూటమి కార్యకర్తలు కొప్పాడ ఎంకన్న బాబు తిరుమణి బలరా మూర్తి రాజు వరప్రసాద్ చక్రవర్తి నరసింహ స్వామి




మరి కోటను కార్యకర్తలతో పోరాటంతో బస్సు రావడం జరిగింది అని ఈ బస్సు వేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు ఎంపీ బాల సౌరికు మంత్రివర్యులు కొల్లు రవీంద్ర కు చినగొల్లపాలెం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

## ఎం ఎం ఎస్ స్కాలర్ షిప్ కు ఎంపికైన ముగ్గురు పెనుమల్లి విద్యార్థులు



**పెడన,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** పెడన మండలం పెనుమల్లి జడ్పీహెచ్ స్కూల్ కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎం ఎం ఎస్ స్కాలర్షిప్ కి అర్హత సాధించారు. అత్తిలి వీర వెంకట జగదీశ్ కాగిత పూజ్య శ్రీవల్లి మురాల ఐశ్వర్య లు ఎంపికయ్యారు. వీరు 9 వతరగతి చదువుతున్నారు. సంవత్సరానికి 12 వేలు రూపాయలు చొప్పున స్కాలర్షిప్ వీరికి నాలుగు సంవత్సరాలు అందుతుంది. ప్రోత్సహించిన ప్రధానోపాధ్యాయులు నాగేశ్వరావు పి శ్రీనివాసరావు కి ఇతర ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేస్తూ ఎస్ఎంసి చైర్మన్ కాట్రగడ్డ నాగరాజు పెడన మండల జడ్పిటిసి అర్జా వెంకట్ నగేష్ ముగ్గురు విద్యార్థులకు శుభాభినందనలు తెలియజేసారు మరెన్నోఉన్నతమైన పోటీ పరీక్షల్లో కూడా మంచి ఫలితాలు సాధించాలని అభినందించారు.

## న్యాయస్థానం ఆదేశాలను గౌరవించుదాం

- సూర్యుడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ సర్వేశ్వరరావు ఆడెపు



**విస్సన్నపేట,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** రోడ్డు ప్రమాదాలకు వారదులవుతున్న పశువుల బాధ్యత లేని యజమానులపై జరిమానా విధించడంతోపాటు బయోమెట్రిక్ జియో టాకింగ్ విధించాలని న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను గౌరవించాలని సూర్యుడు స్వచ్ఛంద సేవా సంస్థ ఆర్గనైజర్ సర్వేశ్వరరావు ఆడెపు విజ్ఞప్తి చేశారు.

## మల్కాజిగిరిలో ఘనంగా బోనాల జాతర





**మల్కాజిగిరి :ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలలో ఫలహారాల బండి ఊరేగింపు అంగరంగ వైభవంగా సాగాయి ఈ సందర్భంగా పోతరాజుల విన్యాసాలు, డీజే మమతలు, డప్పు తప్పులు శివసతుల పూనకాలు ఆకట్టుకున్నాయి రామాంజనేయ నగర్ మరియు జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్ తదితర ప్రాంతాలలో అమ్మవారి తొట్టి ఊరేగింపు వైభవంగా సాగాయి

## పరిష్కారమైన 100 అడుగుల రోడ్డు విస్తరణ ప్రతిపాదనలు

### స్థలాలు,భవంతులు కోల్పోతున్న వారికి సముచిత న్యాయం చేయండి అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే గాంధీ



**శేరిలింగంపల్లి,ఆగష్టు 11 (వార్తాప్రభ):**శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని మసీదుబండలో 100 అడుగుల రోడ్డు విస్తరణకు మార్గం సుగమమైంది.రోడ్డు విస్తరణలో భాగంగా స్థలాలు కోల్పోతున్న వారికి అంగీకార పత్రాలను పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చీఫ్ సిటీ ప్లానర్ వెంకన్న, సీనియర్ నాయకుడు మారబోయిన రాజు యాదవ్‌తో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్‌లో 120 మీటర్లుగా ఉన్న మసీదుబండ రోడ్డును 100 అడుగులకు విస్తరించేందుకు గ్రామస్థులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు.స్థలాలు,భవనాలు కోల్పోతున్న వారికి సముచిత న్యాయం చేయాలని,అందరికీ టీడీఆర్ అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.టీడీఆర్ ప్రక్రియను వేగవంతం చేసి బాధితులకు సాంత్వన కలిగేలా చూడాలని సూచించారు.ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న మసీదుబండ రోడ్డు విస్తరణకు పరిష్కారం లభించిందని, రోడ్డు పూర్తయితే ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయని అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు రోడ్ల విస్తరణతో పాటు లింక్ రోడ్ల ఏర్పాటుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ప్లానింగ్ విభాగం అధికారులు ఏసీపీ శైలజ, ఏసీపీ అక్బర్, మసీదుబండ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్ షిప్.



**కైకలూరు, ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ పరీక్షలో నేషనల్ టెస్ట్ జరగడం జరిగింది. ఆ స్కాలర్షిప్ టెస్టులో ఉన్నత పాఠశాల, చింతపాడు నుండి ఘంటసాల జయశ్రీ సత్య,మోరు లీలా కృష్ణశ్రీ,పెయ్యాల మౌనిష్,ఇదా మేరీ కుమారి విద్యార్థులు అర్హత సాధించడం జరిగింది. వీరికి నెలకు వెయ్యి చొప్పున సంవత్సరానికి 12,000 తొమ్మిదో తరగతి, పదవ తరగతి ,ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం మొత్తం నాలుగు సంవత్సరాలు .12 వేలు చొప్పున మొత్తం 48,000 కేంద్ర ప్రభుత్వం నుంచి స్కాలర్షిప్ గా వీరు పొందుతారు.

## సైఫన్ పనులు పరిశీలించిన కలెక్టర్



**సంగం ఆగస్టు 11 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం మర్రిపాడు వద్ద కావలి కాలువకు సంబంధించి దెబ్బతిన్న సైఫన్‌ను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా పరిశీలించారు.సైఫన్ వద్ద ఏర్పాటు చేసిన తాత్కాలిక రింగ్ బండ్‌ను పరిశీలించి ప్రస్తుత పరిస్థితిపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం పర్మినెంట్ స్ట్రక్చర్ నిర్మాణానికి తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ చర్చించారు.సాగునీటి మ్యాప్‌ను పరిశీలించి, కాలువ ద్వారా రైతులకు సాగునీరు అందే విధానంపై అధికారులకు పలు సూచనలు చేశారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సైఫన్‌కు పర్మినెంట్ నిర్మాణాన్ని చేపట్టేందుకు వెంటనే టెండర్లు పిలిచి పనులు ప్రారంభించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసి రైతులకు సాగునీటి సమస్య లేకుండా చూడాలని సూచించారు.ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి సైఫన్ సమస్య సాగునీటి ఇబ్బందులు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ ఈ దేశ నాయక్ మధుబాబు నాయుడు టీడీపీ మండల అధ్యక్షులు బాణా శ్రీనివాసులురెడ్డి స్థానిక రైతులు సంగం సొసైటీ డైరెక్టర్ చేవూరు జనార్దన్ రెడ్డి పట్టాభిరామిరెడ్డి షేక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థిపై దాడి ఘటనపై బాలల హక్కుల కమిషన్ సీరియస్

### శ్రీ చైతన్య పాఠశాల భద్రతా లోపాలపై ఆరా.. సీసీ కెమెరాలు లేకపోవడంపై ఆగ్రహం.





**దమ్మాయిగూడ, ఆగష్టు 11:(వార్తా ప్రభ)**మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా దమ్మాయిగూడలోని శ్రీ చైతన్య పాఠశాలలో ఓ విద్యార్థిపై తోటి విద్యార్థులు దాడి చేసిన ఘటనపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ తీవ్రస్థాయిలో స్పందించింది. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరించిందా? భద్రతా నిబంధనలు ఎందుకు పాటించలేదు? అనే అంశాలపై కమిషన్ సీరియస్‌గా ఆరా తీసింది.ఈ ఘటనపై తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు గోగుల సరిత సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలను తెలుసుకున్నారు. అలాగే జవహర్‌నగర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సైదులుతో మాట్లాడి ఘటనకు సంబంధించిన పరిస్థితులు, ఇప్పటివరకు తీసుకున్న చర్యలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు.సుమారు 600 మంది విద్యార్థులు చదువుతున్న శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల భద్రత కోసం తగిన సీసీ కెమెరాల వ్యవస్థ లేకపోవడంపై కమిషన్ తీవ్రంగా స్పందించినట్లు తెలిసింది. ఇంత పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్న విద్యాసంస్థలో భద్రతా ఏర్పాట్ల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఉండకూడదని స్పష్టం చేసింది.విద్యార్థులపై దాడులు, వేధింపులు లేదా ఇతర అవాంఛనీయ ఘటనలు జరిగినప్పుడు వాస్తవ పరిస్థితులను గుర్తించేందుకు, బాధ్యులను గుర్తించేందుకు సీసీ కెమెరాలు కీలకంగా ఉంటాయని పేర్కొంటూ, పాఠశాలలో భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా పరిశీలన చేయాల్సిన అవసరం ఉందని సూచించింది.ఈ నేపథ్యంలో మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా డీఈవో తక్షణమే ఈ వ్యవహారంపై దృష్టి సారించి, దమ్మాయిగూడ శ్రీ చైతన్య పాఠశాలలో విద్యార్థుల భద్రతా ప్రమాణాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, పాఠశాల యాజమాన్యం అనుసరిస్తున్న నిబంధనలు తదితర అంశాలపై సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు.విచారణలో పాఠశాల యాజమాన్యం నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సూచించింది. విద్యార్థుల భద్రత విషయంలో పాఠశాల యాజమాన్యాలు నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదనే స్పష్టమైన సందేశాన్ని ఈ ఘటన ద్వారా కమిషన్ ఇచ్చినట్లయింది.

# యువ ఆపదమిత్ర శిక్షణ కోసం దరఖాస్తు చేసుకోండి.

**● ఆపత్కాలంలో సామాజిక బాధ్యతతో బాధితులకు అండగా నిలబడండి. ● మద్దుల వెంకట రాంబాబు ● జిల్లా యువ అధికారి,మేరా యువ భారత్**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**నేషనల్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ మరియు మేరా యువ భారత్ వారి ఆధ్వర్యంలో యువ ఆపదమిత్ర కార్యక్రమంలో భాగంగా సామాజిక స్పృహ కల్గిన యువతకు శిక్షణ ఇవ్వనున్నట్లుగా మేరా యువ భారత్ ఖమ్మం జిల్లా యువ అధికారి మద్దుల వెంకట రాంబాబు ఓ ప్రకటనలో తెలిపారు.సమాజం వరదలు, కరువు, భూకంపాలు, కరోనా వంటి విపత్కర సమయంలో ఆపత్కాలంలో ఉన్నప్పుడు సహాయక చర్యలు చేపట్టడానికి భద్రతా దళాలకు అండగా ఉండటానికి యువతను సుశిక్షితులను చేసే అద్భుతమైన కార్యక్రమం ఇదని వెల్లడించారు.వారం రోజుల పాటు 6వ బెటాలియన్ టీజీఎస్పీ చాతకొండ, భద్రాద్రి కొత్తగూడెంలో జరిగే ఈ శిక్షణ శిబిరం అన్ని ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని, ఆపత్కాలంలో ఉపయోగకరంగా ఉండే ఒక ఎమర్జెన్సీ కిట్ తో పాటు, శిక్షణ పొందినట్లు ప్రభుత్వ సర్టిఫికెట్ కూడా ఇస్తుందని తెలిపారు.

**దరఖాస్తు చేసుకోవాల్సిన వారి అర్హతలు:-** 1. ప్రభుత్వం జారీచేసిన అడ్రస్ ప్రూఫ్ లో ఖమ్మం / భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన వారై ఉండాలి. 2. వయస్సు 18 - 40 ఏళ్ల మధ్యలో ఉండాలి. 3. విద్యార్హత కనీసం 7 వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలి. 4. మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి. 5. దరఖాస్తుకు ఈ నెల 25 చివరి తేది.గ్రామాల్లోని యువత, విద్యార్థులు, యువజన సంఘాల సభ్యులు పెద్దఎత్తున నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.పూర్తి వివరాల కోసం పాత బస్ స్టాండ్ సమీపంలోని మై భారత్ కార్యాలయంలో ( నెహ్రూ యువకేంద్రం) సంప్రదించగలరు.ఫోన్: కార్యాలయం మేరా యువ భారత్, ఖమ్మం 91773 29258

# దేవభక్తితో పాటు దేశభక్తిని పెంపొందించుకోవాలి

### చల్లరస్తా వేణుగోపాలస్వామి ఆలయంలో రుద్రార్చన -- సిందూరార్చన



**మచిలీపట్నం: ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా ఆధ్వర్యంలో చల్లరస్తా సెంటర్‌లోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో రుద్రార్చన -- సిందూరార్చన కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 55 మంది మహిళా భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన ఆధ్యాత్మిక సమావేశంలో వక్తలు దేవభక్తి, దేశభక్తి రెండూ పరస్పరం విడదీయరానివని వివరించారు. దేవుడిపై భక్తి మనలో మంచి విలువలు, క్రమశిక్షణ, సేవాభావం, త్యాగం వంటి లక్షణాలను పెంపొందిస్తే, అదే స్ఫూర్తి దేశం పట్ల బాధ్యతగా మారాలని అన్నారు."దేశం మనకు కేవలం ఒక భూభాగం కాదు; మన సంస్కృతి, మన చరిత్ర, మన భాషలు, మన సంప్రదాయాలు, మన పూర్వీకుల త్యాగాల సమాహారం" అని వక్తలు పేర్కొన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వారి ఆశయాలకు అనుగుణంగా మన రోజువారీ జీవితంలో దేశసేవకు ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు.దేశభక్తి అంటే కేవలం జాతీయ పండుగల రోజుల్లో జెండా ఎగురవేయడం లేదా నినాదాలు చేయడం మాత్రమే కాదని, మన కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించడం, ప్రజా ఆస్తిని కాపాడటం, పర్యావరణాన్ని పరిరక్షించడం, సమాజంలో ఐక్యతను పెంపొందించడం, అవసరమైన వారికి సేవ చేయడం, దేశ ప్రగతికి మన వంతు సహకారం అందించడం కూడా దేశభక్తిలో భాగమేనని వివరించారు.ప్రత్యేకంగా యువతలో దేశభక్తి భావనను బలపరచాల్సిన అవసరం ఉందని వక్తలు అన్నారు. కుటుంబం, దేవాలయం, విద్యాసంస్థలు, సామాజిక సంస్థలు కలిసి దేశం పట్ల గౌరవం, బాధ్యత, క్రమశిక్షణ, సేవాభావం వంటి విలువలను తదుపరి తరాలకు అందించాలని సూచించారు.ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరూ కలిసి పూర్తి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేవాలయ ప్రాంగణంలో భక్తితో కూడిన దేశభక్తి వాతావరణం నెలకొంది. "వందేమాతరం" కేవలం ఒక గీతం మాత్రమే కాకుండా, మాతృభూమి పట్ల గౌరవం, కృతజ్ఞత, బాధ్యతను వ్యక్తం చేసే జాతీయ స్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని వక్తలు పేర్కొన్నారు.దేవాలయంలో దేవుని స్మరిస్తూ దేవభక్తిని పెంపొందించుకోవడంతో పాటు, మాతృభూమిని స్మరిస్తూ దేశభక్తిని ఆచరణలో పెట్టాలి అని వారు పిలుపునిచ్చారు. ప్రతి దేవాలయం ఆధ్యాత్మిక చైతన్యానికి కేంద్రంగా మాత్రమే కాకుండా, సమాజంలో సేవ, సంస్కారం, ఐక్యత, దేశభక్తి పెంపొందించే కేంద్రంగా కూడా మారాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ కూనపురెడ్డి శ్రీనివాసరావు, శ్రీ ఘంటా సురేష్, ఆలయ చైర్మన్ శ్రీ దూళిపాల రాము, శ్రీ లక్క నాంచారయ్య, శ్రీ గడ్డం రాజు, శ్రీ జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, శ్రీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా విశ్వ హిందూ పరిషత్ కృష్ణ జిల్లా అధ్యక్షులు డా. బురగడ్డ శ్రీనాథ్, జిల్లా ప్రభారి శ్రీ పీవీఎస్ నాయుడు 55 మంది మహిళా భక్తులకు, కార్యక్రమ నిర్వాహకులకు అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు.దేవభక్తి మనకు ధర్మాన్ని నేర్పాలి -- దేశభక్తి మనకు కర్తవ్యాన్ని గుర్తు చేయాలి -- సేవాభావం మన జీవితానికి అర్థాన్ని ఇవ్వాలి అనే సందేశంతో ఇటువంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు.

# సంగంలో జ్ఞానజ్యోతి శిక్షణ తరగతులు



**సంగం ఆగస్టు 11 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం జెడ్పీ హై స్కూల్ లో 'జ్ఞాన జ్యోతి' ఆరు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని అంగన్వాడీ సిడిపిఓ సునీలత సూపర్వైజర్ రమాదేవి నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ లు జానకీ రామ్ మల్లయ్య పాల్గొన్నారు.ముందుగా ఎంఈఓ లు,అంగన్వాడీ సిబ్బంది తిరంగ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి ట్రైనింగ్ ప్రారంభించారు. నవచేతన' 'ఆధారశిల' అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు.చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం వికాసంతో పాటు మూడేళ్ల నుంచే అభ్యసన అలవాట్లను పెంపొందించడంపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.చిన్నారుల ప్రాథమిక అభ్యసన సమగ్ర వికాసంలో అంగన్‌వాడీ టీచర్ల పాత్ర కీలకమని తెలిపారు. కో-లొకేటెడ్ అంగన్‌వాడీ కేంద్రాలతో చిన్నారుల విద్యాభ్యాసాన్ని మరింత బలోపేతం చేస్తున్నట్లు ఎంఈఓ తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాఠశాల హెడ్మాస్టర్ బుజ్జయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడలో ఘోర రోడ్డు ప్రమాదం.

### ఒకరు మృతి,మరొకరికి తీవ్ర గాయాలు



**దమ్మాయిగూడ, ఆగస్టు 11:(వార్తా ప్రభ)**మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దమ్మాయిగూడలో సోమవారం అర్ధరాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందగా, ఆయన భార్య తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.వివరాల ప్రకారం.. బాలాజీనగర్‌లో రాయల్ కిరాణా షాపు నిర్వహిస్తున్న షేక్ నాగూర్ షరీఫ్ (59), ఆయన భార్య షేక్ కరీమున్నీసా (56) సోమవారం రాత్రి జూపిటర్ స్కూటీపై బాలాజీనగర్ నుంచి దమ్మాయిగూడ వైపు వెళు తున్నారు.రాత్రి సుమారు 11.30 గంటల సమయంలో ఇన్‌స్టామార్ట్ సమీపంలోకి చేరుకోగానే, ఎదురుగా వస్తున్న స్విఫ్ట్ కారును నడుపుతున్న డ్రైవర్ టి. సందీప్ నిర్లక్ష్యంగా, వేగంగా వాహనం నడుపుతూ స్కూటీని ఢీకొట్టినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రమాదంలో దంపతులు రోడ్డుపై పడిపోయి తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు వారిని వెంటనే దమ్మాయిగూడలోని ఆదిత్య ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు పరీక్షించి షేక్ నాగూర్ షరీఫ్ అప్పటికే మృతి చెందినట్లు ప్రకటించారు.ఆయన భార్య షేక్ కరీమున్నీసాకు తలకు, వెన్నుకు తీవ్ర గాయాలు కావడంతో మెరుగైన వైద్యం కోసం ఈసీఐఎల్‌లోని జీనియ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.మృతుడి కుమారుడు షేక్ ఉస్సేన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు జవహర్‌నగర్ పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. ప్రమాదానికి కారణమైన కారు, డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# హైదరాబాద్

## తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక గా బోనాలు పండుగ

### కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్



**శేరిలింగంపల్లి,ఆగస్టు 11 (వార్తాప్రభ):**చందానగర్ డివిజన్ పరిధిలో బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన పలారం బండి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మిరియాల ప్రీతమ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బోనాల పండుగ ప్రతీకగా నిలుస్తుందని ప్రీతమ్ పేర్కొన్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు ఆదిత్య, బాలరాజు, మల్లేష్, మహేష్, చందు, నిర్వాహకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్.ఏ.సి. క్యాంపస్ లో భక్తిశ్రద్ధలతో ఘనంగా బోనాలు పండుగ





**శేరిలింగంపల్లి,ఆగస్టు 11 (వార్తాప్రభ):**సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) ఆధ్వర్యంలో ఎన్ఏసీ క్యాంపస్ కార్యాలయంలో బోనాల పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు .అదనపు కమిషనర్ (యూసీడీ),ప్రాజెక్ట్ డైరెక్టర్ (యూసీడీ) ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి సీఎంసీ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు .అదనపు కమిషనర్లు, జోనల్ కమిషనర్లు, చీఫ్ ఇంజనీర్, డిప్యూటీ కమిషనర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.వేడుకల్లో భాగంగా ఎన్ఏసీ క్యాంపస్‌లోని సీఎంసీ కార్యాలయం నుంచి పోచమ్మ ఆలయం వరకు బోనాల ఊరేగింపు నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు 51 బోనాలను సమర్పించారు.కోలాటం, పోతురాజు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.అనంతరం కమిషనర్‌తో పాటు అధికారులు పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రజల సుఖసంతోషాలు,శాంతి, ఐశ్వర్యం కోసం ప్రార్థించారు. అధికారులు, ఉద్యోగులు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్సాహంగా పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను చాటిచెప్పారు.

## చిగురుకోటలో రూ.40 లక్షలతో స్మశాన వాటిక అభివృద్ధి

### పరిశీలించిన ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ



**ముదినేపల్లి ఆగస్టు 11 (వార్తా ప్రభ)** ముదినేపల్లి మండలంలోని చిగురుకోట గ్రామంలో మండల పరిషత్ నిధులు, దాతల సహకారంతో రూ.40 లక్షల వ్యయంతో చేపడుతున్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులను ముదినేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు రామిశెట్టి సత్యనారాయణ మంగళవారం ఉదయం గ్రామస్తులతో కలిసి పరిశీలించారు.మండల పరిషత్ నిధులు, దాతల సహకారంతో స్మశాన వాటిక అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతుండటంపై గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని సత్యనారాయణ తెలిపారు. మండల అభివృద్ధితో పాటు స్మశాన వాటికల అభివృద్ధికి కూడా అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు.మండలంలోని సింగరాయపాలెం, వాడపల్లి, ఊటుకూరు పంచాయతీ పరిధిలోని నారాయణపురం, బొమ్మనంపాడు గ్రామాల్లో స్మశాన వాటికల అభివృద్ధి పనులకు మండల పరిషత్ నుంచి నిధులు కేటాయించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించి ముదినేపల్లి మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కోమటి విష్ణువర్ధన్, రామిశెట్టి ప్రసాద్, తుమ్మ రామశాస్త్రి, గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## వైసీపీ ప్రోగ్రాం సక్సెస్... కానీ వాళ్ళు రాలేదు !

: వైసీపీ గత రెండేళ్ళలో ఎన్నడూ లేని విధంగా జనం బాట పట్టింది. ఆందోళనలకు పిలుపు ఇచ్చింది. నిరసనలు పెద్ద ఎత్తున నిర్వహిస్తోంది. ఒక విధంగా చెప్పాలీ అంటే వైసీపీ ఒక ఇష్యూని పట్టుకుని ఇంత సుదీర్ఘంగా ఆందోళన చేసిన దాఖలాలు అయితే గతంలో లేవు. కానీ మెగా డీఎస్సీ విషయంలో వైసీపీ దూకుడు చేస్తోంది. అక్రమాలు జరిగాయని అంటూ ఏకంగా టీడీపీ కూటమిలో అతి ముఖ్య నాయకుడు, విద్యా శాఖ మంత్రి అయిన నారా లోకేష్ మీద ఫుల్ ఫోకస్ పెట్టేసింది. ఒక విధంగా చెప్పాలీ అంటే గట్టిగానే టార్గెట్ చేసింది. దాంతో ఏపీలో పది రోజులుగా వైసీపీ నిరసన కార్యక్రమాలు సాగుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటి ప్రభావం ఎలా ఉంది, జనాల నుంచి రెస్పాన్స్ ఎలా ఉంది అన్నది కనుక చూస్తే వైసీపీ ప్రోగ్రాం సక్సెస్ అని అంటున్నారు. కానీ అని అక్కడే ఆగిపోతున్నారు.ఇక వైసీపీ 2024 తరువాత ఘోరంగా ఓటమి చెంది 11 సీట్లకే పరిమితం అయిన తరువాత గడచిన రెండేళ్ళ కాలంలో చేపట్టిన అనేక ఆందోళనలు నిరసనలతో పోలిస్తే మెగా డీఎస్సీ మీద ఆ పార్టీ చేపట్టిన పోరాటం మాత్రం హైలెట్ అని చెప్పాల్సి ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన ఈ ప్రోగ్రాం బాగానే సాగింది. ఒక్క ప్రకాశం జిల్లాలో తప్పించి అన్ని చోట్ల సక్సెస్ అయింది అని అంటున్నారు. మరి ఇంతలా అన్ని చోట్ల వైసీపీ ప్రోగ్రాం సక్సెస్ అయితే ఒక్క ఆ జిల్లాలోనే ఎందుకు అలా అన్నదే ఇపుడు చర్చగా ఉంది. ప్రకాశంలో ఎందుకంటే : ప్రకాశం జిల్లాలో ఇంచార్జిలు క్యాడర్ ని పెద్ద ఎత్తున తీసుకుని రాలేకపోయారు. ఈ జిల్లాలో క్యాడర్ అయితే అంత దూకుడుగా లేదా అన్నది చర్చగా ఉంది. అలాగే ఇంచార్జిలే తమ జోరుని చూపించలేకపోయారా అన్న ప్రశ్నలు కూడా వస్తున్నాయి. ఇంకో వైపు చూస్తే వైసీపీ రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు జనాలు అన్ని చోట్ల పోటెత్తారు. అలాగే చాలా కాలం తరువాత వైసీపీ క్యాడర్ లో ఉత్సాహం కనిపించింది. అలాగే వైసీపీ నాయకులు కూడా అంతా కలసి హుషార్ గా పాల్గొనడం కూడా జరిగింది. అదే సమయంలో మెగా డీఎస్సీలో అక్రమాలు జరిగాయని చెబుతున్న అభ్యర్థులు కానీ నిరుద్యోగులు కానీ యువత కానీ ఈ మొత్తం ఆందోళనలో ఎక్కడా కనిపించకపోవడమే ఒక లోటుగా చెబుతున్నారు : మరి వారు ఎందుకు పాల్గొనలేదు అంటే దానికి రీజనబుల్ గా వచ్చే సమాధానం కూడా ఉంది. తాము వచ్చి వైసీపీ చేసే ఆందోళనలలో పాలుపంచుకుంటే కెమెరాలకు చిక్కితే తమ భవిష్యత్తు ఎక్కడ ఇబ్బంది పడుతుందో అన్న ఆలోచనతోనే వారు వెనక్కి ఉండిపోయారు అని అంటున్నారు. ఒక రాజకీయ పార్టీ చేపట్టే ఆందోళనలో పాలు పంచుకుంటే తమకు మళ్ళీ జాబ్స్ రావు అన్న బెంగ కూడా వారికి ఉండడం వల్లనే ఎక్కడా కనిపించకుండా తెర వెనక్కే ఉండిపోయారు అని అంటున్నారు. అయితే ఎవరి కోసం ఈ కార్యక్రమం వైసీపీ చేసిందో వారు కానీ యువత కానీ కనిపించకపోవడం మాత్రం ఆ పార్టీకి మైనస్ గానే మారింది అని అంటున్నారు. దీంతో వైసీపీ నిరసనలకు జనాల నుంచి మంచి స్పందన వచ్చినా కూడా అసలైన వారు డీఎస్సీ రాసిన అభ్యర్థులు ఎక్కడా కనిపించకపోవడంతో ఆపరేషన్ సక్సెస్ పేషెంట్ డైడ్ అన్నట్లుగా వైసీపీ ప్రోగ్రాం తయారైంది అని అంటున్నారు. ఏది ఏమైనా వైసీపీ వరకూ చూస్తే మాత్రం ఈ నిరసనలు హిట్ అయి మంచి బూస్ట్ ఇచ్చాయనే అంటున్నారు.

## డాక్టర్ జాకీర్ హుస్సేన్ కళాశాల విద్యార్థి కి బంగారు పతకం



**ఇబ్రహీంపట్నం,ఆగస్టు 11(వార్తా ప్రభ ప్రతినిధి):**ఈ నెల 5వ తేదీ నుండి 11వ తేదీ వరకు విజయవాడలో జరిగిన కృష్ణలంక జిల్లా పరిషత్ హై స్కూల్ లో జరిగిన ఎన్టీఆర్ జిల్లాస్థాయి అమరావతి వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీలలో తమ కళాశాలకు చెందిన ఎం .శివకేశవ బంగారు పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపల్ జాఫర్ సాదిక్ తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు జరిగిన సెలక్షన్లలో తమ విద్యార్థి శివకేశవ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ నజీబ్ పాషా ,ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం అధికారులు మస్తాన్ వలి,నాగుల మీర,విద్యార్థికి అవసరమైన శిక్షణ ఇచ్చిన వీకే అకాడమీ చైర్మన్ కె.లీలవాణి, కోచ్ వి.న.రాజశేఖర్, అధ్యాపకులు, సిబ్బంది, శివకేశవ నూ అభినందించారు.

## 200 అడుగుల భారీ జాతీయ జెండాతో మచిలీపట్నంలో ర్యాలీ



**మచిలీపట్నం ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, విజయవాడ వారి ఆధ్వర్యంలో 16వ బెటాలియన్ ఎన్సీసీ క్యాడెట్లతో కలిసి మంగళవారం ఉదయం మచిలీపట్నంలో 200 అడుగుల భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు.కోనేరు సెంటర్ నుంచి ఆంధ్ర జాతీయ కళాశాల మైదానం వరకు నిర్వహించిన ఈ ర్యాలీని సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ అసిస్టెంట్ డైరెక్టర్ రమేష్ చంద్ర, 16వ బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ రూపేష్ అవస్తి జెండా ఊపి ప్రారంభించారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, వారి త్యాగాలను నేటి తరానికి తెలియజేస్తూ దేశభక్తి నినాదాలతో ర్యాలీ కొనసాగింది. భారీ జాతీయ జెండాతో నిర్వహించిన ఈ ర్యాలీ మచిలీపట్నం పురవీధుల్లో ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది.భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నిర్దేశించిన 2047 వికసిత్ భారత్ లక్ష్య సాధనలో యువత కీలక పాత్ర పోషించాలని వారు పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో యువత రథసారథులుగా నిలిచి, అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఆగస్టు 10 నుంచి 15 వరకు నిర్వహిస్తున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి, దేశాభివృద్ధిని కాంక్షిస్తూ నవభారత నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎన్సీసీ క్యాడెట్లు, సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు రెస్టారెంట్లలో మున్సిపల్ ఆరోగ్య శాఖ తనిఖీలు

### పత్రాలు లేకుండా నిర్వహణ.. పారిశుధ్య లోపాలు, గడువు ముగిసిన ఆహార పదార్థాలు గుర్తింపు




**మచిలీపట్నం ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మచిలీపట్నం నగర పాలక సంస్థ మున్సిపల్ ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని నాలుగు రెస్టారెంట్లలో తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో పలు రెస్టారెంట్లు అవసరమైన అనుమతులు, పత్రాలు లేకుండా నిర్వహిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.రెస్టారెంట్ల నిర్వహణకు అవసరమైన మున్సిపల్ వాణిజ్య అనుమతి, ఆహార భద్రతా లైసెన్స్ లేదా నమోదు పత్రాలను తనిఖీ సమయంలో సంబంధిత నిర్వాహకులు సమర్పించలేకపోయినట్లు అధికారులు తెలిపారు. కొన్ని రెస్టారెంట్లలో పారిశుధ్య లోపాలతో పాటు ఈగలు, దోమలు ఉండటం, ఆహార పదార్థాలను సక్రమంగా నిల్వ చేయకపోవడం, గడువు ముగిసిన ఆహార పదార్థాలు నిల్వ ఉంచడం వంటి అంశాలను గుర్తించినట్లు పేర్కొన్నారు.ఒక రెస్టారెంట్లో బహిరంగంగా కట్టెలు కాల్చి వంట చేయడంతో పొగ, బూడిద, దుర్వాసన పరిసర ప్రాంతాల్లో వ్యాపిస్తున్నట్లు అధికారులు గుర్తించారు.ప్రజారోగ్యానికి హాని కలిగించే విధంగా, అవసరమైన అనుమతులు, పత్రాలు లేకుండా ఆహార వ్యాపారం నిర్వహిస్తే మున్సిపల్ చట్టాలు, లైసెన్స్ నిబంధనలు, ఆహార భద్రతా నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఆరోగ్య అధికారి అడపా సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.తనిఖీల సందర్భంగా సంబంధిత రెస్టారెంట్ నిర్వాహకులకు నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. అవసరమైన పత్రాలను సమర్పించడంతో పాటు గుర్తించిన పారిశుధ్య, ఆహార భద్రతా లోపాలను తక్షణమే సరిదిద్దాలని ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఆహార భద్రతకు సంబంధించిన అంశాలను సంబంధిత ఆహార భద్రతా అధికారుల దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు అధికారులు తెలిపారు.ప్రజారోగ్య పరిరక్షణలో భాగంగా హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర ఆహార విక్రయ కేంద్రాలపై తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై ఎటువంటి ఉపేక్ష లేకుండా చర్యలు తీసుకుంటామని మున్సిపల్ ఆరోగ్య అధికారి అడపా సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు.

# చేజర్ల సొసైటీలో తాత్కాలిక ఉద్యోగాల పేరుతో సొసైటీ నిధులకు చిల్లు

- ఓ వ్యక్తి 2017 లో జాయిన్ అయ్యి 2020లో మొదటి జీతం తీసుకున్నట్లు రికార్డులలో నమోదు
- 2017 ఏప్రిల్ 1న ఆ ఉద్యోగి జాయిన్ అయినట్లు రికార్డులో ఉంది... సొసైటీ సీఈవో
- తాత్కాలిక ఉద్యోగస్తులకు జీతం ఇచ్చేది ఎవరు? సొసైటీ నా లేక ప్రైవేటు వ్యక్తులా?






**చేజర్ల ఆగష్టు 11 (వార్తాప్రభ)** చేజర్ల మండల సొసైటీ కేంద్రంలో తాత్కాలిక ఉద్యోగస్తులు పేరుతో భారీ అవినీతి జరిగినట్లు కొంతమంది స్థానికుల నుండి వస్తున్న సమాచారం.గతంలో ఇక్కడ పనిచేసిన అధికారులు కొంతమందిని తాత్కాలికంగా ఉద్యోగాలలో నియమించు కోవడం జరిగినది.అయితే చేజర్ల సొసైటీలో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగస్తుల నియామకాలు పక్కన పెడితే తాత్కాలికంగా కొంతమందిని నియమించుకోవడం సొసైటీ తీర్మానాలకు నిబంధనలకు వ్యతిరేకంగా జరిగినట్లు సమాచారం.గతంలో 2017లో ఏప్రిల్ 1వ తేదీన ఒక వ్యక్తిని జాయిన్ చేసుకున్నట్లు అప్పటి అధికారులు రికార్డులలో నమోదు చేసుకున్నారని ప్రస్తుతం సీఈఓ గా పనిచేస్తున్న అధికారి తెలిపారు.కానీ జిల్లా కో-ఆపరేటివ్ సొసైటీ వారి నియమ నిబంధనలను పాటించకుండా ఎలా చేసుకుంటారని కొందరి నుంచి వస్తున్న అభిప్రాయం. అసలు 2019 తర్వాత ఎవరిని కూడా సొసైటీలో తాత్కాలిక ఉద్యోగాలు పేరుతో కొనసాగించకూడదని జీవో ఇచ్చి ఉంది కానీ దానికి వ్యతిరేకంగా 2017లో ఓ వ్యక్తిని ఉద్యోగంలో నియమించుకొని అప్పటినుండి కొనసాగుతున్నట్లు తెలుపుతూ 2020 ఆగస్టులో ఆ వ్యక్తి మొదటి జీతం తీసుకోవడం విడ్డూరంగా ఉంది.2017 లో జాయిన్ అయిన వ్యక్తి 2020లో మొదటి జీతం తీసుకోవడం పట్ల సొసైటీలో భారీ అవినీతి జరుగుతుందని అచ్చొచ్చినట్లు తెలుస్తుంది.ఇదంతా చూస్తే అక్కడ జరిగింది వేరు జరుగుతుంది వేరు ప్రస్తుతం ఉద్యోగాల నియామకాలు చేపట్టే పనే లేదంటూ కొందరి నుండి వస్తున్న సమాచారం.2019 తర్వాత ఎవరిని కూడా తాత్కాలిక విధులలో ఉంచకూడదని అట్టి నిబంధనలకు ఎవరైనా పాల్పడి తాత్కాలికంగా ఉద్యోగాలను నియమిస్తూ వారిని పనిలో పెట్టుకున్నట్లయితే కచ్చితంగా వారికి చర్యలు తప్పవని డిస్టిక్ లెవెల్ ఎన్ఫోర్స్మెంట్ కమిటీ డిఎల్ఈసి వారు ఆ జీవో లో పేర్కొనడం జరిగింది. నిబంధనలకు విరుద్ధంగా ఇక్కడ కొంతమంది ఉద్యోగాలు చేస్తూ చేజర్ల సహకార సంఘం నుండి జీతం తీసుకుంటూ కాలక్షేపం చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు.జిల్లా కోపరేటివ్ సొసైటీ వారు దీని మీద విచారణ చేసి రెగ్యులర్ ఉద్యోగులు ఎవరు తాత్కాలికంగా ఎవరు విధులు నిర్వహిస్తున్నారు వంటి వాటిని పరిశీలించి సొసైటీ నిధులు తప్పుదోవ పట్టకుండా దీనికి బాధ్యత ఎవరు వహిస్తున్నారు పరిశీలన చేసి తక్షణమే వారి మీద చర్యలు తీసుకోవాలని మండల స్థానికుల నుండి వస్తున్న అభిప్రాయం.

**చేజర్ల సొసైటీ సీఈఓ వివరణ** చేజర్ల సొసైటీలో మొత్తం నలుగురు ఉద్యోగస్తులు ఉన్నారు అందులో ఇద్దరు రెగ్యులర్ ఉద్యోగస్తులు మరో ఇద్దరు తాత్కాలికంగా విధులు నిర్వహిస్తున్నారు.రెగ్యులర్ ఉద్యోగస్తులుగా వెంకటరమణ మరియు కే దొరసాన్ రెడ్డి తాత్కాలికంగా నజీర్ ఎస్ వి సుబ్రహ్మణ్యం కంప్యూటర్ ఆపరేటర్ గా ఎస్.కె ఫరిదా అనే వ్యక్తులు ఈ సొసైటీలో పనిచేస్తున్నారని తెలిపారు. ఓ వ్యక్తికి సంబంధించి సీఈఓ ని వివరణ అడగగా ప్రస్తుతం నేను వచ్చి ఎక్కువ కాలం కాలేదు రికార్డులలో ఉన్నది మాత్రమే నేను చెబుతున్నాను 2017 ఏప్రిల్ 1వ తేదీ నుండి కె. దొరసాన్ రెడ్డి ఉద్యోగిగా చేజర్ల సొసైటీలో విధులు నిర్వర్తిస్తున్నారని తెలిపారు.

# దేశ భక్తురాలు, శతాధిక వృద్ధురాలు ఆవుల చెంగమ్మ (101) కన్నుమూత

### ఏపీఎంఏపీ బోర్డు సిఈఓ ఆవుల చంద్రశేఖర్ కు మాతృ వియోగం



**తిరుపతి, ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**చంద్రగిరి మండలం పనబాకం గ్రామానికి చెందిన దేశ భక్తురాలు, శతాధిక వృద్ధురాలు ఆవుల చెంగమ్మ (101) మంగళవారం కన్నుమూశారు. భారత స్వాతంత్రోద్యమ కాలంలో బ్రిటిష్ వారి అరాచకాల మీద తిరుగుబాటు చేసిన కుటుంబానికి చెందిన ఆమె, అన్నదాతగా కూడా పేరు గడించారు. వలసపాలనలోనే అటవీశాఖలో ఉద్యోగిగా వున్న ఆమె బావ ఒకరు, బ్రిటిష్ అధికారి నిరంకుశ వైఖరి పట్ల తొలిసారిగా తిరుగుబాటు చేశారు. దీంతో వీరి కుటుంబం కొంతకాలం అజ్ఞాత జీవితాన్ని కూడా గడపాల్సి వచ్చింది. ఆ సమయంలో కుటుంబ భారాన్ని మొత్తం చెంగమ్మ మోయడమే కాకుండా, ఎంతో ధైర్యంగా గ్రామంలో దేశభక్తి భావాలను పెంపొందింపజేశారు. అప్పట్లో ఎలాంటి విపత్కర పరిస్థితులు, బెదిరింపులు ఎదురైనా తలొగ్గని సాహసిగా పేరు పొందారు. సామాజిక చైతన్యంతో అక్షరాస్యత పెంపుకోసం ప్రయత్నిస్తూ, పేదలకు అన్నపూర్ణగా తనదైన శైలిలో సేవలందించారు. తమిళనాడు రాష్ట్రంలో 1925లో జన్మించిన ఆమె అక్కడే ప్రాథమిక విద్యను పూర్తి చేశారు. బాల్యం నుంచే భారతీయ సాహిత్యాన్ని, దేశభక్తిని ప్రచారం చేస్తూ వచ్చారు. వివాహం తర్వాత భర్త స్వగ్రామం, స్వర్ణముఖి నదీపరివాహక ప్రాంతమైన పనబాకం గ్రామానికి వచ్చి స్థిరపడ్డారు. ఆమె భర్త రామయ్య అటవీశాఖలో ఉద్యోగిగా వుంటూనే, వ్యవసాయం కూడా చేసేవారు. ప్రస్తుతం రాష్ట్ర అటవీశాఖలో డిప్యూటీ కన్జర్వేటర్ హోదాలో ఉన్నతాధికారిగా ఉన్న ఆమె కుమారుడు ఆవుల చంద్రశేఖర్ ఇటీవల లండన్ లో అంతర్జాతీయ అవార్డును కూడా అందుకున్నారు. ఆంధ్రప్రదేశ్ ఔషధ మొక్కలు, సుగంధ ద్రవ్యాల బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి (సిఈఓ) గా విజయవాడలో ఆయన పనిచేస్తున్నారు. సిఈఓ మాతృమూర్తి, శతాధిక వృద్ధురాలు చెంగమ్మ మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాగా, బుధవారం పనబాకం గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు ఆమె బంధువులు తెలిపారు.

# మైనారిటీల సంక్షేమానికి మరింత బాధ్యతగా పనిచేస్తా -కూరపాటి జాన్ పాల్



**విజయవాడ, ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రధానమంత్రి నూతన 15 పాయింట్ల కార్యక్రమం కింద మైనారిటీల సంక్షేమ పథకాల అమలు, పర్యవేక్షణ కోసం ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి పర్యవేక్షణ కమిటీలో సభ్యునిగా కూరపాటి జాన్ పాల్ ను రాష్ట్ర ప్రభుత్వం నియమించిందని కమిటీ సభ్యులు జాన్ పాల్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేరకు మైనారిటీ సంక్షేమ శాఖ ఉత్తర్వులు జారీ చేసిందని ఆయన అన్నారు.ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన పనిచేసే ఈ కమిటీ రాష్ట్రంలో మైనారిటీల సంక్షేమ పథకాల అమలును కాలానుగుణంగా పర్యవేక్షించనుందన్నారు.?తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మైనారిటీల సంక్షేమ శాఖ మంత్రి ఎండి ఫారూఖ్, మరియు తన నియామకానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సమర్థవంతంగా అందేలా తన వంతు బాధ్యతను నిజాయితీగా నిర్వహిస్తానని ఆయన పేర్కొన్నారు. క్షేత్రస్థాయి సమస్యలను గుర్తించి అర్హులకు న్యాయం జరిగేలా చూస్తానని, ప్రత్యేకంగా క్రిస్టియన్ మైనారిటీల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న వివిధ కార్యక్రమాలు, పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పించి లబ్ధి చేకూరేలా కృషి చేస్తానన్నారు. అలాగే యువత, విద్య, ఉపాధి, సంక్షేమం వంటి అంశాల్లో నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి కోసం ముందుకు సాగుతానని, తనకు అప్పగించిన బాధ్యతను పూర్తి అంకితభావంతో నిర్వర్తిస్తానని ఆయన స్పష్టం చేశారు.

## పాడి రైతులకు లంపి స్కిన్ వ్యాధిపై అవగాహన



**చేజర్ల ఆగష్టు 11 (వార్తాప్రభ)** మండలంలోని చేజర్ల పెరుమాళ్ళపాడు గ్రామాలలో తెల్ల పశువులకు లంపి స్కిన్ వ్యాధి టీకా కార్యక్రమానికి సహాయ సంచాలకులు ప్రాంతీయ పశువైద్యశాల కలువాయి డా.గురిజయంతి మరియు మండల పశు వైద్యాధికారి డా.రాజేష్ పాల్గొన్నారు.రాబోయే మాసాలలో ఎల్ నినో ప్రభావం గురించి మడపల్లి గ్రామములోని పాడి రైతులకు అవగాహన కల్పించారు.పాడి రైతులు పశుగ్రాస కొరత నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని పిఎం డీఎస్ కిట్ల ద్వారా వచ్చే పశుగ్రాసాన్ని వినియోగించుకొని కమ్యూనిటీ పోడ్డర్ డెవలప్మెంట్ క్రింద స్వయం ఉపాధి సంఘాలు పశుగ్రాసం సాగు చేసుకోవాలని విబి జీరాంజీ ద్వారా సన్నకారు చిన్నకారు రైతులు పశుగ్రాసం పెంచుకోవాలని రైతులకు సూచించారు.

## 15 ఆగస్టు న ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలి

### ఇబ్రహీంపట్నంలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ




**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11(వార్తా ప్రభ ప్రతినిధి):** 15 ఆగస్టు న ప్రతి ఇంటిపై జాతీయ జెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. అందుకు అవగాహన కల్పించే విధంగా బిజెపి ఆధ్వర్యంలో పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నభీన్ పిలుపు మేరకు ఇబ్రహీంపట్నంలో కూటమి నాయకులు మంగళవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఎన్టీటీపీఎస్ మెయిన్ గేటు నుంచి ప్రారంభమైన ర్యాలీ రింగ్ కూడలి వరకు సాగింది. ర్యాలీలో కూటమి నాయకులు ముందు వరుసలో నిలువగా, బ్రిలియంట్స్ హైస్కూల్ విద్యార్థులు త్రివర్ణ పతాకాలు చేతపట్టి జాతీయ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ భావం పెంపొందించేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఇది దేశానికి ఇచ్చే గౌరవం అని అన్నారు. కార్యక్రమంలో కొండపల్లి మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టిబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్ చార్జి అక్కల రామమోహనరావు (గాంధీ), బీజేపీ సీనియర్ నేత నూతలపాటి బాలకోటేశ్వరరావు (బాల), బీజేపీ కొండపల్లి పట్టణ అధ్యక్షురాలు తమ్మినేని మాధురి, ప్రధాన కార్యదర్శులు దాము భవాని, సేనాపతి నాగమణి, కూనాల యుగంధర్, వల్లెం కృష్ణకుమారి, నరసింహారావు, జనసేన పార్టీ కొండపల్లి పట్టణ అధ్యక్షుడు చెరుకుమల్లి సురేష్, మారాసు కృష్ణ మోహన్, తుమ్మల శ్రీ కుమార్, కరుకుమల్లి సత్యవతి, తిరుపతి నాయుడు, పయ్యావుల రాము తదితరులు పాల్గొన్నారు.

## మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షుడిగా నల్లమోతు ప్రసాదరావు



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 11(వార్తా ప్రభ ప్రతినిధి):**మహాజన సోషల్ పార్టీ (ఎం ఎస్ పి) ఇబ్రహీంపట్నం మండల శాఖ అధ్యక్షుడిగా నల్లమోతు ప్రసాదరావు (చింకి) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలతో మంగళవారం ఇబ్రహీంపట్నం ఎంఆర్పిఎస్ కార్యాలయంలో మహాజన సోషలిస్టు పార్టీ మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన ప్రసాదరావు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ ఆశయ సాధన కోసం ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి బడుగు బలహీనవర్గాల కలుపుకొని వారి అప్డేట్ కి కృషి చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎంఎస్పీ నాయకులు పాల్గొన్నారు.

## కొండలమ్మను దర్శించుకున్న టీడీపీ జిల్లా అధ్యక్షులు గురుమూర్తి...



**గుడ్లవల్లేరు:ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరంకి గురుమూర్తితో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ బండారు హనుమంతరావు మంగళవారం దర్శించుకున్నారు. శ్రీ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం దేవస్థాన చైర్మన్ ఈడే మోహన్, ఈఓ ఆకుల కొండలరావు వారిని శేష వస్త్రములతో సత్కరించి, శ్రీ అమ్మవారి చిత్రపటాలతో పాటు లడ్డూ ప్రసాదములను అందజేశారు.

## పెద్దయ్య ప్రేమ పలుకులు



గౌరవించు పెద్దలను
ప్రేమించు పిల్లలను
శుద్ధమైన హృదయంతో
సేవించు గురువులను
ద్వేషించు దుర్గుణాలను
స్వాగతించు సుగుణాలను
మన్ననలు పొందేందుకు
విస్మరించు వ్యసనాలను
ప్రతికూల భావాలను
పనికిరాని కార్యాలను
ఆదిలో నియంత్రించు
సంతృప్తిగా జీవించు
చిందించు చిరునవ్వులు
జయించు హృదయాలను
పలకరించు ప్రేమతో

హత్తుకొను మనసుతో

**-గద్వాల సోమన్న,**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ఆనం అంటే అభివృద్ధి కాదు...అవినీతి : మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి
# రెండేళ్లకో పార్టీ మారే మీరా మమ్మల్ని విమర్శించేది

**మేకపాటి కుటుంబం అంటే భయం కాదు అభిమానం**

**ఇసుక దందాతో ప్రాణాలు కోల్పోయిన వారిని కనీసం పట్టించుకున్నారా**

**ఎవరికి సిగ్గులేదో ప్రజలందరికి తెలుసు**



**ఆత్మకూరు ఆగష్టు 11 (వార్తాప్రభ ప్రతినిధి)**మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అంటే అభివృద్ధి కాదని అవినీతి దోపిడి అని ఇదే నేనంటున్న మాట కాదు ఆయన ఏ నియోజకవర్గంలో ప్రాతినిధ్యం వహించినా అక్కడి ప్రజలే ఈ మాట చెబుతున్నారని మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు.నెల్లూరులోని మేకపాటి నివాసంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 10 రోజుల క్రితం మర్రిపాడులో పర్యటించిన మంత్రి ఆనం తన సభలో టీడీపీ కార్యకర్త హైలెవల్ కెనాల్ పనులకు సంబంధించి ప్రశ్నిస్తే మర్రిపాడువాసులకు సిగ్గులేదంటూ మాట్లాడడం జరిగిందని అడిగిన ధానికి సమాధానం చెప్పకుండా ఇలా మా కుటుంబం మీద మాట్లాడి ఏం ఒరగబెట్టినట్లు అవుతుందన్నారు .మేకపాటి కుటుంబం అంటే మర్రిపాడు ప్రాంతవాసులకు భయం కాదు అభిమానం దాదాపు నాలుగు దశాబ్దాలుగా మా కుటుంబం మర్రిపాడు వాసులను ఎంతో అభివృద్ధి చేశామని అన్నారు. నవోదయ పాఠశాల డిగ్రీ కళాశాల ఇంజనీరింగ్ కళాశాలతో విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిన కుటుంబమని రూ.200 కోట్ల విలువైన ఇంజనీరింగ్ కళాశాలను దానం చేసిన చరిత్ర మాదని అన్నారు.మా కుటుంబంలో జరిగిన విషాధం అనంతరమే నేను రాజకీయాల్లోకి వచ్చానన్ని, నాన్న మేకపాటి రాజమోహన్ రెడ్డి స్ఫూర్తితోనే ఆత్మకూరు నియోజకవర్గంలో ఏడీఎఫ్ ద్వారా స్వంత నిధులు సీయస్ఆర్ నిధులతో అభివృద్ధి చేస్తూ ప్రజల్లో మేము మంచి పేరు తెచ్చుకున్నామన్నారు.మర్రిపాడు వాసులకు సిగ్గులేదా అని ప్రశ్నిస్తున్న మంత్రి ఆనం తాను గెలిచిన సాయంత్రమే మర్రిపాడులో ఇసుక కొండను మాయం చేశారని రెండు రోజుల అనంతరం ఆయన ఇంటి ముందు రెండు కొత్త వాహనాలు కనిపించాయని నియోజకవర్గంలో ఇసుక మాఫియాను ఏర్పాటు చేశారని ఏటికి ఒక వైపు ఒకరిని అవతలి వైపు మరొకరిని పెట్టి దందా కొనసాగిస్తున్నారని అన్నారు.మీ ధన దాహనికి ఏడు మంది ఇసుక ట్రిప్పర్ ఢీకొని చనిపోతే ఇప్పటి వరకు ఆ కుటుంబాలను ఇప్పటి వరకు ఆ కుటుంబాలను కనీసం పరామర్శించిన పాపాన పోలేదని చేజర్ల మండలంలో సుమారు 150 ఎకరాల్లో ఉన్న జామాయిల్ ను పోలిసుల సమక్షంలోనే బద్వేల్ కు చెందిన వ్యక్తులతో రాత్రికి రాత్రే తరలించారని ఆఖరికి చికెన్ వేస్ట్ కూడా అమ్ముకుంటూ ప్రజారోగ్యానికి హానికరం కలిగిస్తున్నారని దీనిని స్వయంగా తానే మీడియా ద్వారా చూపించడం జరిగిందని ఇలాంటి పనులు చేస్తున్న మీకు సిగ్గుండాలన్నారు.2009లో ఆత్మకూరు నియోజకవర్గంలో గెలిచిన మీరు అప్పట్లో ఒక్క పంచాయతీ లోనైనా ప్రచారం చేశారు.బూత్ ఏజెంట్ ను పెట్టారా అసలు మర్రిపాడులో తిరిగారా అనేది ఒక్కసారి గుర్తు చేసుకోవాలని మర్రిపాడు వాసులు ఎక్కడెక్కడో వ్యాపారాలు చేసుకుంటూ ఇక్కడ రాజకీయాలు చేస్తుంటారని ఇక్కడ నీళ్లు లేకపోవడంతోనే కదా హైలెవల్ కెనాల్ గురించి పోరాటాలు చేసిందన్నారు. ఆ సమావేశంలో మీ పక్కనే కూర్చున్న విజయరామిరెడ్డి కూడా వ్యాపార కుటుంబమేనన్నారు.అప్పట్లో దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో జలయజ్ఞంలో భాగంగా హైలెవల్ కెనాల్ ప్రాజెక్ట్ ప్రతిపాదించడం జరిగిందని, అనంతరం మెనిఫెస్టోలో కూడా దీనిని పొందుపరిచారని, ఈ సమయంలో మంత్రిగా ఉన్నందుకు మీ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించారే తప్పా హైలెవల్ కెనాల్ సాధనలో మీ పాత్ర ఏ మాత్రం లేదన్న విషయం అందరికి తెలుసునన్నారు.హైలెవల్ కెనాల్ నిర్మాణాన్ని ప్రారంభించి 19 ఏళ్లు అయినా 13 ఏళ్లు ఆనం రామనారాయణ రెడ్డే ఇన్ చార్జిగా ఉన్నారు కదా పొంగూరు చాబోలు రిజర్వాయర్లు ముందు కట్టాలా అన్నది కాదు ప్రశ్న ముందు భూసేకరణ పనులు పూర్తి చేసిన తరువాతే కదా చేయాలి భూసేకరణ అనంతరం పనులు చేస్తారు.అది కూడా తెలియకుండా తెలుసుకోకుండా మాట్లాడితే ఎలా అని ప్రశ్నించారు.తాను శాసన సభ్యునిగా ఉన్న సమయంలో భూసేకరణకు సంబంధించి కాంట్రాక్టర్, అప్పటి కలెక్టర్ హరినారాయణ ద్వారా మాట్లాడి భూసేకరణకు సంబంధించిన ఫైళ్లు క్లియర్ చేసేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నామని, అయితే ఎన్నికలు సమీపించడంతో ఆ పనులు ఆగిపోయాయన్నారు.ఈ ప్రాంతానికినీళ్లు తెచ్చేది నేనే ఇచ్చేది నేనే అంటున్నారు అంటున్న ఆనం ఒక్కసారి చరిత్ర చూడాలని వెంకటగిరిలో రిజర్వాయర్ నిర్మాణానికి మీకు కమిషన్ సెట్ కాలేదని ఆ పనులు నిలిపివేశారని పోలిసులు వద్ద కూడాకమిషన్ తీసుకున్న చరిత్ర మీదని ప్రజలు అంటున్నారని సోమశిల స్పిల్ వే నిర్మాణానికి ఇప్పటికే కాంట్రాక్టర్లు మారారే కానీ అతి ముఖ్యమైన ఆ పని మాత్రం చేయలేదన్నారు. అభివృద్ధి చేయమని గెలిపిస్తే అవినీతి చేసుకుంటూ పోతున్న మీరు మా కుటుంబం గురించి మాట్లాడుతున్నారని రెండేళ్లలో మీరు ఏం చేశారని ఇప్పటికి ఏ ఒక్క అభివృద్ధి పనులు అడుగు ముందుకు సాగలేదన్నారు.మా తండ్రి రాజమోహన్ రెడ్డి ఎంపీగా రెండుసార్లు రాజీనామా చేశారని, వైస్సార్ కుటుంబం వెనుక మేకపాటి కుటుంబం ఉంటుందన్న విషయం రెండు తెలుగు రాష్ట్రాల్లో అందరికి తెలుసునన్నారు.మేము సంపాదించిన ప్రతి రూపాయిలో 15 పైసలు ఈ ప్రాంత అభివృద్ధికి ఖర్చు చేస్తున్నామన్నారు. మీ మీద కేసులు లేవంటేమీ గొప్పతనం కాదు రెండేళ్లకో సారి పార్టీ మారే మీమీద ఎందుకుంటాయని ఒకే పార్టీలో కొనసాగేమా మీద ఉంటాయని మేము ధైర్యంగా వాటిని ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నామని అన్నారు.ఇప్పుడు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు వచ్చే దమ్ముందా అని సవాల్ చేశారు.నా మీద కేసు ఉందని మీరు చెప్పారు.అయితే ధైర్యం నిలబడ్డానని అన్నారు.ఆనం అంటే దోపిడి, అనం అంటే అవినీతి అనే స్థాయిలో మీ పాలన సాగిస్తున్నారని రెండేళ్లలో పాలన సమయం ఉంది ప్రజాక్షేత్రంలో ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చూడాలే కానీ మా మీద బురద చల్లితే అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పినట్లు కాదని ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు.

## అంగన్వాడీలకు శిక్షణా తరగతులు



**చేజర్ల ఆగష్టు 11 (వార్తాప్రభ)** స్త్రీ శిశు సంక్షేమ వారు విద్యాశాఖ ఆధ్వర్యంలో చేజర్ల మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు అందరికీ 11.08.2026 నుండి 13.08.2026న వరకు జ్ఞానజ్యోతి 120 సర్టిఫికెట్ కోర్స్ అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ తరగతులు నిర్వహించే కార్యక్రమాలలో భాగంగా చేజర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం మొదటి రోజు శిక్షణను ప్రారంభించినట్లు సూపర్వైజర్ ఎం.పద్మ తెలిపారు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఎం పద్మ చేజర్ల విద్యాశాఖ అధికారి మస్తానయ్య స్కూల్ టీచర్స్ సుబ్రహ్మణ్యం బుజ్జయ్య వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మానవతా విద్యానిధికి రూ.25 వేల విరాళం



**విజయవాడ,హనుమాన్ జంక్షన్ ఆగష్టు 11(వార్తాప్రభ)**ఉమ్మడి కృష్ణాజిల్లా మానవతా విద్యానిధికి రూ.25 వేల విరాళం అందజేశారు. శనివారం విజయవాడలో నిర్వహించిన ఉమ్మడి కృష్ణాజిల్లా మానవతా నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గత ఏడాది కైకలూరు శాఖ కార్యదర్శిగా పనిచేసిన బోయిన సత్య సూర్య ప్రభావతి రూ.25 వేల విరాళాన్ని అందించారు.మానవతా సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి సమక్షంలో విద్యానిధి చైర్మన్ మారుబోయిన కోటేశ్వరరావుకు ఈ విరాళాన్ని అందజేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి, పేద విద్యార్థుల చదువుకు అండగా నిలిచే విద్యానిధికి విరాళం అందించడం అభినందనీయమని జిల్లా శాఖ ప్రతినిధులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా బోయిన సత్య సూర్య ప్రభావతికి ఉమ్మడి కృష్ణాజిల్లా మానవతా శాఖ తరపున అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మానవతా ప్రతినిధులు, నూతన కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నాయకత్వ ఎంపికను సరికొత్త శకంతో ప్రారంభించిన పల్లోటిస్కూలు



**పెడన ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పెడన పట్టణ పరిధిలోగల సెయింట్ విన్సెంట్ పల్లోటిపాఠశాలలో నాయకత్వ లక్షణాలు గల విద్యార్థినీ-విద్యార్థుల ప్రస్థానం ఈ నూతన విద్యాసంవత్సరం 2026-27రితొలిసారిగా ఈ వి ఎం ద్వారా మిగిలిన విద్యార్థినీ-విద్యార్థులే ప్రజాస్వామ్య పద్ధతిలో ఎస్ పి ఎల్ ఎ ఎస్ పి ఎల్ సిపిల్ వంటి నాయకులను తమ అమూల్యమైన ఓటు ద్వారా ఎంచుకోవడం జరిగింది.ఎన్నికలలో నిలచి గెలిచిన వారిని అభినందించుటకు విశిష్ట అతిథులుగా పల్లోటిపాఠశాల కరస్పాండెంట్ ఫాథర్ బాలశౌరీ ప్రిన్సిపల్ ఫాథర్ జాల యాకోబు వారల ఆహ్వానం మేరకు విచ్చేసిన పెడన మండల విద్యాశాఖ అధికారులు యన్.సలోమి మరియు హరినాథ్ విద్యార్థినీ-విద్యార్థులను అభినందించి దేశ రాజకీయ వ్యవస్థలో "నేటి మంచి విద్యార్థి నాయకుడే -రేపటి భావి భారత పౌరులుగా మలచబడ తారని",విద్యార్థినీ-విద్యార్థుల మెరుగైన బాధ్యతలను అర్థవంతంగా వివరించారు.తదుపరి ఫాథర్ బాలశౌరీ గారు అతిథులతో కలసి ఎస్ పి ఎల్ ఎ ఎస్ పి ఎల్ హౌస్ :వింగ్ మొదలైన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసి నూతన బాధ్యతలను విజయవంతంగా కొనసాగించాలని,"నాయకత్వం అనేది ఒక స్థాయిగా కాకుండా -బాధ్యతగా వ్యవహరించాలని ఎంపికైన విద్యార్థినీ-విద్యార్థులకు సూచించి దీవించినారు.కార్యక్రమాన్ని ఘనంగా జరిగించుటలో కృషిచేసిన ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయినీ-ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేసి జాతీయగీతంతో కార్యక్రమాన్ని ముగించినారు.

## కుల గణన ఫార్మాట్ లో యాదవ పర్యాయ పదాలు ను "యాదవ్" గానే చేర్చాలి

**- అఖిల భారత యాదవ మహాసభ డిమాండ్**



**ఒంగోలు, ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**యాదవ కుల పర్యాయ పదాల తో ఉన్న వారిని జన గణన లో "యాదవ్" గా నమోదు చేయాలి అని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు ప్రకాశం జిల్లా కలెక్టర్ ను కోరారు.ఇప్పటికే ఈ విషయము ను అఖిల భారత యాదవ మహాసభ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ సోమ్ ప్రకాష్ యాదవ్ సూచనలు మేరకు ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ ఆపరేషన్స్ జె. నివాస్ ఐఏఎస్ ను హైదరాబాద్ కోఠి లోని కేంద్రీయ సదన్ లోని ఆంధ్రప్రదేశ్ జనగణన నిర్వహణ కార్యాలయం లో కలిసి వినతిపత్రం సమర్పించామని గుర్తు చేశారు.జనగణన లో భాగమైన కులగణన లో వివిధ పేర్లతో ఉన్న యాదవుల ను ఒకే పేరు తో "యాదవ్" గా నమోదు చేయాలి అని అఖిల భారత యాదవ మహాసభ నాయకులు కోరారు. వివిధ ప్రాంతాల్లో వివిధ పేర్లతో ఉచ్చరిస్తున్నటువంటి యాదవులను జనగణలో భాగంగా ఒకే పేరు తో యాదవ్ గా నమోదు చెయాలని కలెక్టర్ గారిని కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది. భారతదేశంలో అనాదిగా ఉన్న వంశాలలో యయాతి సంతానంగా శ్రీకృష్ణుని వారసులుగా పేరెన్నికగన్న యాదవ జాతి చాలా ముఖ్యమైనది. వివిధ ప్రాంతాలలో వివిధ పేర్ల తో పిలవబడుతూ, నేటికీ సంచార జాతులు గా, అర్ధ సంచార జాతులుగా పశు పోషణ, వ్యవసాయం పాల ఉత్పత్తి జీవనధారం గా కలిగి కుల వృత్తి ని సంప్రదాయం గా కొనసాగిస్తున్నారని వివరించారు. గొల్ల కురుబ, గంగిరెద్దుల, కటిక, కాడు గొల్ల, మందడి, కోణార్, గౌడే, వంటి పేర్లుతో పిలవబడుచున్న యాదవులను ఒకే పదం గా యాదవ్ గా ఉండేటట్లు గాను , పిలవబడే పేరును బ్రాకెట్ లో ఉండేటట్లు గా జనగణన ఫార్మాట్ లో నమోదు చేయించుటకు తగు చర్యలు గైకొనాలని, ఈ విషయం జాతీయ జన గణన అధికారుల దృష్టికి తీసుకెళ్ళాలని కోరారు.1931 లో మద్రాస్ ప్రెసిడెన్సీ వారు ఇచ్చిన జీవో 5240 ననుసరించి యాదవులను ఒకే పేరు తో గుర్తించాలని చేసిన సూచన, స్వాతంత్ర్యానంతరం భారత ప్రభుత్వం దేశ వ్యాప్తం గా గుర్తించిన విధంగా 29 భాగాలు గా ఉన్న యాదవుల ను ఒకే పదం తో యాదవ్ గా గుర్తించాలని చేసిన సూచనలను పరిగణించి ఈ కులగణన లో యాదవ్ గా నమోదు చేయాలని నాయకులు కోరారు.ఈ కార్యక్రమం లో అఖిల భారత యాదవ మహాసభ ప్రకాశం జిల్లా అధ్యక్షులుబొట్లా సుబ్బారావు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ శతాబ్ది ఉత్సవముల రాష్ట్ర అధ్యక్షులు బొట్లా రామారావు యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డక ఆంజనేయ మూర్తి యాదవ్, పెద్దన్న యాదవ్, బీసీ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ గుంటూరు మస్తాన్, జాజుల రుద్రసాయి, జాజుల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కె.వి.ఆర్. స్కూల్ లో అంగన్వాడీలకు "జ్ఞాన జ్యోతి " ట్రైనింగ్



**పెనుగంచిప్రోలు - ఆగష్టు 11( వార్త ప్రభ )** ఎన్టీఆర్ జిల్లా. చిల్లకల్లు ప్రాజెక్ట్. ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి ఆదేశాల మేరకు మంగళవారం జగ్గయ్యపేట వత్సవాయి పెనుగంచిప్రోలు మండలాల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు మొదటి రోజు జ్ఞానజ్యోతి ట్రైనింగ్ కెవిఆర్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ నందు నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలకు పి.పి.వన్,పి.పి. టు, ప్రీస్కూల్ విద్యా బోధన అంశాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ సత్యవతి ఆ రిసోర్స్ పర్సన్స్ మర్రి ప్రభాకర్ ఆరేపల్లి ప్రకాష్ పాము నాగేశ్వరరావు సూపర్వైజర్స్ రజనీజ్వాల వెంకట కుమారి మూడు మండలాల పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు...

## శ్రీచైతన్యలో ఘనంగా పదవీ ప్రమాణం

**క్రమశిక్షణతోనే విజయ శిఖరాలు**



**హనుమాన్ జంక్షన్, ఆగష్టు11(వార్తాప్రభ)**హనుమాన్ జంక్షన్ శ్రీచైతన్య పాఠశాలలో విద్యార్థుల పదవీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి గన్నవరం నియోజకవర్గ జనసేన నాయకులు, ఆంధ్రప్రదేశ్ రోడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గరికిపాటి శివశంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వివిధ పదవులకు ఎన్నికైన విద్యార్థులను అభినందించి, వారికి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు.హెడ్ బాయ్గా జి. హేమసాయి, డిప్యూటీ హెడ్ బాయ్గా రోహిత్ ప్రసాద్, హెడ్ గర్ల్గా జి. దుర్గాప్రశాంతి, డిప్యూటీ హెడ్ గర్ల్గా ఆర్. హర్షిణి, స్పోర్ట్స్ బాయ్గా ఏ. హేమసాయి, స్పోర్ట్స్ గర్ల్గా పి. దేవి సంజన, సీసీఏ బాయ్గా హర్షవర్ధన్, సీసీఏ గర్ల్గా యు. రిషిత బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని, క్రమశిక్షణ, బాధ్యత, సమయపాలనతో ముందుకు సాగాలని శివశంకర్ సూచించారు.కార్యక్రమంలో పశ్చిమగోదావరి జిల్లా ఏజీఎం ఎస్. పార్థసారథి, ఏలూరు రీజనల్ ఇన్చార్జి సిహెచ్. ఉదయ భాస్కర్, జోనల్ అకాడమిక్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ సిహెచ్. వెంకటేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సయ్యద్ ఐనుల్, పాఠశాల డీన్ షేక్ మౌలాలి, సీ ఇన్చార్జి టి. మల్లికార్జున, ప్రైమరీ ఇన్చార్జి ఇ. ప్రియాంక, ప్రీ-ప్రైమరీ ఇన్చార్జి ఓ. ప్రియాంక, ఏవో రమణ, 10వ తరగతి ఇన్చార్జి జోషఫ్, పీఈటీ అంతోని రాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆస్తి వివాదంలో న్యాయమే ప్రామాణికం కావాలి

**సబ్ డివిజన్,మ్యూటేషన్లకు తొందరపడొద్దంటూ కర్నీడి సోదరుల విన్నపం.**



**కాకినాడ :ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** కుటుంబ సభ్యుల మధ్య తలెత్తిన ఆస్తి వివాదంలో అధికారులు ఎటువంటి వ్యక్తిగత ప్రలోభాలకు, ఒత్తిళ్లకు తలొగ్గకుండా పూర్తి న్యాయబద్ధతతో వ్యవహరించాలని దుర్గాడ గ్రామానికి చెందిన కర్నీడి కుటుంబ సభ్యులు కోరుతున్నారు. తమకు వారసత్వంగా సంక్రమించిన భూమిని చట్టబద్ధంగా విభజించుకుని, రిజిస్టర్డ్ పంచాయతీ దస్తావేజు ద్వారా ఎవరి వాటాను వారు స్పష్టమైన హద్దులు, కొలతలతో అనుభవిస్తున్న నేపథ్యంలో, ఒక కుటుంబ సభ్యుడి వాటాలోకి ఇతరులు ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ అధికారులు జోక్యం చేసుకుని తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.దుర్గాడ గ్రామానికి చెందిన కర్నీడి (లేటు) నాగన్న కుమారులైన కర్నీడి శ్రీరాములు, కర్నీడి సుబ్బారావు, కర్నీడి నూకరాజు, కర్నీడి కాశీ విశ్వనాథం కలిసి అధికారులకు సమర్పించిన విన్నపంలో తమ కుటుంబ ఆస్తికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. తమ తండ్రికి నలుగురు కుమార్తెలు ఉన్నారని, వారికి గతంలోనే వివాహాది శుభకార్యాలు నిర్వహించి, వారికి ఇవ్వాల్సిన వాటిని అందజేశారని పేర్కొన్నారు. అనంతరం తమకు వారసత్వంగా సంక్రమించిన దుర్గాడ గ్రామంలోని సర్వే నంబర్లు 399/9, 399/10, 399/11, 399/12, 399/13లోని సుమారు 4 ఎకరాల 50 సెంట్ల మామిడి తోటను తాము సంపూర్ణ స్వాధీన హక్కులతో అనుభవిస్తున్నామని తెలిపారు.ఈ ఆస్తిని 2022 సంవత్సరంలో రిజిస్టర్ చేసిన పంచాయతీ దస్తావేజు నంబర్ 9188/2022 ద్వారా నలుగురు సోదరులు పరస్పర అంగీకారంతో పంచుకున్నామని, అనంతరం ఎవరి వాటాను వారు నిర్దేశిత హద్దులు, కొలతలతో స్వాధీనంలో ఉంచుకుని అనుభవిస్తున్నామని విన్నవించారు. అయితే తమ సోదరుడు కర్నీడి నూకరాజు వాటాకు వచ్చిన సుమారు 94 సెంట్ల భూమిలోకి కుటుంబానికి చెందిన మరో వ్యక్తి మారౌతు మురళీ భార్య పోలిశెట్టి అపర్ణ దౌర్జన్యంగా ప్రవేశించేందుకు ప్రయత్నిస్తున్నారని వారు ఆరోపించారు.ఈ నేపథ్యంలో ఆస్తి వివాదం పరిష్కారం అయ్యే వరకు సంబంధిత భూమిపై ఎటువంటి సబ్డివిజన్, మ్యూటేషన్ వంటి చర్యలు చేపట్టకుండా అధికారులు జాగ్రత్త వహించాలని వారు కోరుతున్నారు. ఇప్పటికే తమ మధ్య ఆస్తి పంపకానికి సంబంధించిన రిజిస్టర్డ్ దస్తావేజులు ఉన్నందున, వాటిని పరిగణనలోకి తీసుకుని వాస్తవ పరిస్థితులను పరిశీలించిన తర్వాతే తదుపరి చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.కుటుంబ ఆస్తి వివాదాల్లో అధికారుల నిర్ణయం ఒక కుటుంబానికి మాత్రమే కాకుండా భవిష్యత్ తరాలపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున, ఈ వ్యవహారంలో అధికారులు పూర్తి పారదర్శకత పాటించాలని కర్నీడి సోదరులు కోరుతున్నారు. ఎవరి ఒత్తిడికీ, వ్యక్తిగత ప్రలోభాలకూ తలొగ్గకుండా, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా, అందుబాటులో ఉన్న రికార్డులు, రిజిస్టర్డ్ దస్తావేజులు, క్షేత్రస్థాయి వాస్తవాలను సమగ్రంగా పరిశీలించి న్యాయం వైపు నిలవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.తమకు ఎవరి మీదా వ్యక్తిగత కక్ష లేదని, తమ వాటా భూమిని చట్టబద్ధంగా ప్రశాంతంగా అనుభవించడమే తమ ఉద్దేశమని పేర్కొన్న వారు, అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి తమ హక్కులకు రక్షణ కల్పించాలని కోరారు. వివాదాస్పద ఆస్తిపై తొందరపాటు పరిపాలనా చర్యలు తీసుకోకుండా, ఇరు పక్షాల వాదనలు, పత్రాలను పరిశీలించి న్యాయపరమైన నిర్ణయం తీసుకోవాలని అధికారులను కోరారు.

## శ్రీ తిరుపతమ్మ అమ్మవారి హుండీ ఆదాయం 1 కోటి 24 లక్షలు....



**పెనుగంచిప్రోలు - ఆగష్టు 11( వార్త ప్రభ )** పెనుగంచిప్రోలు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం నందు మంగళవారం హుండీ లెక్కింపు జరిగినది,73 రోజులకు గాను శ్రీ తిరుపతమ్మ అమ్మవారి సాధారణ ఖాతా ద్వారా 1,24,23,463/- రాగా మిశ్రమ బంగారం:-34 గ్రాములు,మిశ్రమ వెండి:-520 గ్రాములు వచ్చింది అని,విదేశీ కరెన్సీ యు.ఎస్. ఏ.-46 డాలర్స్,20 యూనం లు,5 దైర్హమ్స్,5 యూరో లు వచినవి అనిదేవస్థానకార్యనిర్వహణాధికారి ప్రకటన చేశారు,ఈ హుండీ లెక్కింపులో జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి లక్ష్మీనారాయణ శెట్టి, డిప్యూటీ కమిషనర్ మరియు దేవస్థాన కార్యనిర్వాహణాధికారి జి.వి.డి.యన్.లీలా కుమార్, ధర్మకర్తల మండల చైర్మన్ చుంచు రమేష్ బాబు, ధర్మకర్తల మండల సభ్యులు దేవస్థాన సిబ్బంది మరియు సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వెనిగెండ్ల హామీ మేరకు సీసీ రోడ్డు నిర్మాణం...



**గుడ్లవల్లేరు:ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మండలంలోని కూరాడ లాకువ దిగువన శ్రీ గంగానమ్మ గుడి దారిని సీసీ రోడ్డుగా నిర్మాణం చేశారు. గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము ఇచ్చిన హామీ మేరకు కూరాడ గ్రామ టీడీసీ అధ్యక్షులు కళ్యాణపు నవాబు ఆధ్వర్యంలో 32మీటర్ల మండల పరిషత్ నిధులు రూ.2లక్షలతో నిర్మించిన ఈ సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం పూర్తి చేశారు

## గన్నవరం లోని ఒక గ్యాస్ ఏజెన్సీ లో ఒక విచిత్రం



**గన్నవరం, ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఒక వినియోగదారుడు తీసుకున్న ఒక గ్యాస్ సిలెండర్ లో గ్యాస్ కాకుండా 4 లీటర్ల నీళ్లు ఉండటం ఒక విచిత్రం. అదేమని ప్రశ్నించగా తమకేమీ సంభంధం లేదని ,చేతనైంది చేసుకోమని బాధితుడికి సమాధానం చెప్పిన ఏజెన్సీ యాజమాన్యం .బాధితుడు మీడియా ను ఆశ్రయించగా 200 రూపాయలు తగ్గించి బాధితుడికి మరో సిలెండర్ ను ఇచ్చిన ఏజెన్సీ నిర్వాహకులు.

# ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

● అంగన్వాడీ పిల్లలకు బాలామృతాన్ని విధిగా అందించాలి ● పిల్లల పోషణపై తల్లిదండ్రులు కూడా బాధ్యతగా వ్యవహరించాలి ● -జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ



**వీరులపాడు, ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**వీరులపాడు మండలం జుజ్జూరు గ్రామంలోని సక్షం అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ పాఠశాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అంగన్వాడి కేంద్రం, పాఠశాలలో సౌకర్యాలు, పిల్లల ఆరోగ్యం, పోషణ, మౌలిక వసతులపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. పోషకాహార లోపం కారణంగా ఎత్తుకు తగిన బరువు లేని పిల్లల వివరాలను అంగన్వాడీ సిబ్బంది నమోదు చేసిన తీరును పరిశీలించారు. పిల్లలను స్వయంగా బరువు తూయించి, యాప్‌లో నమోదైన వివరాలతో క్రాస్ చెక్ చేశారు. బరువు తక్కువగా ఉన్న చిన్నారి తల్లితో జిల్లా కలెక్టర్ మాట్లాడి, బాలామృతాన్ని ఏ విధంగా వినియోగిస్తున్నారో, పిల్లలకు ఆహారం అందించే విషయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారో అడిగి తెలుసుకున్నారు. ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లలపై అంగన్వాడీ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని, అలాంటి పిల్లల విషయంలో తల్లులు కూడా బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పిల్లలకు అందించాల్సిన బాలామృతాన్ని విధిగా అందిస్తూ, వారి ఆరోగ్యం, బరువు పెరుగుదలను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రానికి ప్రస్తుతం బోరు ద్వారా నీటిని వినియోగిస్తున్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. దీనిపై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ సింటెక్స్ ట్యాంక్ ఏర్పాటు చేసి, మోటార్ ద్వారా నీటిని ట్యాంకుకు సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోను ఆదేశించారు. అనంతరం ఉర్దూ పాఠశాల ఆవరణను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ పాఠశాలకు కొద్ది దూరంలో నిలిచిపోయిన నీటి సరఫరా పైప్‌లైన్‌ను పరిశీలించారు. అంగన్వాడీ కేంద్రం, ఉర్దూ పాఠశాలకు తాగునీటి సరఫరా అందేలా నిలిచిపోయిన పైప్‌లైన్ పనులను పూర్తి చేయాలని ఆర్డీవోను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యటనలో నందిగామ ఆర్డీవో గడ్డిపాటి అనిల్ కుమార్, తహసీల్దార్ పాలపర్తి రవికుమార్, ఎంపీడీవో శేఖర్, ఎంఈఓ కెనాడి, సీడీపీవో జి.లక్ష్మీ భార్గవి, తదితరులు పాల్గొన్నారు.

# కడప రిమ్స్ లో జూనియర్ డాక్టర్లు సమ్మె బాట పట్టారు ...





**కడప :ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ జూడోలు రిమ్స్ లో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రేడియేషన్ ఆంకాలజీ జూనియర్ డాక్టర్ కడప రిమ్స్ ప్రెసిడెంట్ రవితేజ మరియు ఆప్తమాలజీ డిపార్ట్మెంట్ జూనియర్ డాక్టర్ తాడి మౌనిక, పావని వారు మాట్లాడుతూనిన్న ప్రభుత్వంతో జరిగిన చర్చలు విఫలం అయ్యాయన్నారు. తమకు స్టైఫండ్ పెంచాలని, ఉద్యోగ విరమణ 62 ఏళ్ళు మించిరాదన్నారనీ,నేషనల్ మెడికల్ కౌన్సిల్ రూల్స్ అనుసరించి ఎంఎస్సీ ,పిహెచ్డి రిక్రూట్మెంట్ 15% లోపే ఉండాలని డిమాండ్ చేశారు. దేశంలోని పలు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ కంటే 30% ఎక్కువ స్టైఫండ్ ఇస్తున్నారని ,ప్రభుత్వం పునర్ ఆలోచన చేసి తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని వారు కోరారు. సమ్మె కొనసాగిస్తున్నా అత్యవసర సేవలకు ఎలాంటి విఘాతము కలగకుండా సేవలను అందిస్తున్నట్లు వారు తెలిపారు. తదితర విభాగాల జూనియర్ డాక్టర్లు కూడా సమ్మెలో పాల్గొన్నారు

# స్వాతంత్ర వేడుకలను రాష్ట్రస్థాయి వేడుకలతో సమాంతరంగా నిర్వహిద్దాం

● ఆగస్టు 15న ఎన్టీఆర్ జిల్లా పతాకావిష్కరణలో పాల్గొననున్న రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్
● ఏర్పాట్లలో ఎలాంటి అలసత్వానికి తావులేదు ● వర్షాకాలం దృష్ట్యా రైన్‌ప్రూఫ్ టెంట్లు, తాగునీరు, వైద్య శిబిరం,
● విద్యుత్ తదితర ఏర్పాట్లు పక్కాగా చేయాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ





**విజయవాడ: ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లాలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను రాష్ట్రస్థాయి వేడుకలకు ఏమాత్రం తీసిపోని విధంగా అత్యంత ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. వేడుకలకు రాష్ట్ర ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేష్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న నేపథ్యంలో అన్ని ఏర్పాట్లను సమన్వయంతో, పకడ్బందీగా పూర్తి చేయాలని సూచించారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ఆగస్టు 15న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సంబంధించి జరుగుతున్న ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ హెచ్.ఎం ధ్యాన్ చంద్రతో కలిసి స్టేడియంలోని వివిధ ప్రాంతాలను పరిశీలించి, సంబంధిత అధికారులకు పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ మాట్లాడుతూ, విజయవాడ కేంద్రంగా ఉన్న మాకినేని బసవ పున్నయ్య స్టేడియంలో ఈ ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నామని తెలిపారు. రానున్న నెలల్లో ఇదే వేదికగా మరో రెండు భారీ కార్యక్రమాలను నిర్వహించేందుకు నిర్ణయించినందున, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా స్టేడియంలో పటిష్టమైన మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలం కొనసాగుతున్నందున వేడుకలకు హాజరయ్యే వీఐపీలు, ప్రజాప్రతినిధులు, ఆహ్వానితులు, అధికారులు, విద్యార్థులు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైన్‌ప్రూఫ్ టెంట్లను ఏర్పాటు చేసి వర్షం కారణంగా కార్యక్రమానికి ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాలని ఆదేశించారు. తాగునీటి వసతి, సిట్టింగ్ అరేంజ్‌మెంట్స్, వైద్య శిబిరం తదితర ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేసి, వాటిని కార్యక్రమానికి ముందు మరోసారి పరిశీలించాలని సూచించారు. వేడుకల సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. ముందు జాగ్రత్త చర్యగా అదనపు జనరేటర్లను సిద్ధంగా ఉంచాలని సూచించారు. స్టేడియంలో విద్యుత్ సంబంధిత అన్ని సదుపాయాలను ముందుగానే తనిఖీ చేసి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. వేడుకలకు సుమారు 4 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున పోలీసు శాఖ సమన్వయంతో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అదనంగా ప్రజలు వేడుకలను వీక్షించేందుకు వచ్చినప్పటికీ ఎలాంటి ఒత్తిడి, ఇబ్బంది కలగకుండా రాకపోకలను క్రమబద్ధీకరించాలని సూచించారు. భద్రతా చర్యల్లో భాగంగా స్టేడియం పరిసర ప్రాంతాల్లో అవసరమైన చోట్ల సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. అవసరమైన మేరకు భారీ కేడింగ్ ఏర్పాటు చేసి, ప్రేక్షకులు, ఆహ్వానితులు, వీఐపీలకు ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా వివిధ శాఖల ఆధ్వర్యంలో నిర్వహించనున్న పెరేడ్‌ను క్రమశిక్షణతో, ఆకట్టుకునేలా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. పోలీస్, ఎన్‌సీసీ, స్కౌట్స్ అండ్ గైడ్స్, రెడ్‌క్రాస్, సోషల్ వెల్ఫేర్, ఫైర్, మెడికల్ అండ్ హెల్త్, ఐసీడీఎస్, అగ్రికల్చర్, విజయవాడ నగరపాలక సంస్థ తదితర శాఖలు పెరేడ్‌లో పాల్గొననున్నట్లు తెలిపారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలతో పాటు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బైక్ విన్యాసాలు, అమరావతిపై రూపొందించిన ప్రత్యేక గీతం ప్రదర్శన, సిద్ధార్థ కళాశాల విద్యార్థుల డ్రమ్స్ ప్రదర్శన, తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. వివిధ ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న శకటాల ప్రదర్శనను అత్యంత ఆకర్షణీయంగా, సమాచారాత్మకంగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆయా శాఖల ద్వారా ప్రస్తుతం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలతో పాటు, గత రెండు సంవత్సరాలుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను శకటాల ద్వారా ప్రజలకు స్పష్టంగా తెలియజేసేలా ప్రదర్శనలు ఉండాలని సూచించారు. ప్రతి శాఖ తమకు కేటాయించిన శకటాన్ని ప్రత్యేక ఆకర్షణగా తీర్చిదిద్దడంతో పాటు, ప్రభుత్వ కార్యక్రమాల ఫలితాలు ప్రజలకు అర్థమయ్యే విధంగా విజువల్స్, సందేశాలతో రూపొందించాలని ఆదేశించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జిల్లాకు ప్రతిష్టాత్మకమైన కార్యక్రమమని పేర్కొన్న కలెక్టర్, అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి ఏర్పాట్లను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. చివరి నిమిషంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రతి అంశాన్ని ముందుగానే తనిఖీ చేసి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. వేడుకల నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావులేదని, ప్రతి శాఖకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్వో ఎం.లక్ష్మీ నరసింహం, అదనపు డిసిపి జి.రామకృష్ణ, ఏడీఈపీఆర్ ఎన్. వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు, విజయవాడ నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులు, పోలీసు శాఖ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భవిష్యత్తు ఆలోచనతో ముందుకు వస్తున్న బీమా కంపెనీలు



**విస్సన్నపేట ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వాహన యజమానులు పార్టీ ఇన్సూరెన్స్ లేకపోతే వాహనాలలో పెట్రోల్ పోసే పరిస్థితి ఉండకూడదని ఆ విధంగా పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించాలని జస్టిస్ సంజయ్ కరోల్ జస్టిస్ ప్రశాంత్ కుమార్ ధర్మాసనం దిశా నిర్దేశం చేయడం జరిగింది. వారి లక్ష్యాలకు అనుగుణంగా వన్ స్టాప్ మల్టిపుల్ కంపెనీస్ జన్ ఫ్యూచర్ విజన్స్ సంస్థ ముందుకు రావడం జరిగింది. లైఫ్ హెల్త్ మరియు మోటార్స్ బీమా సేవలను అందించేందుకు ఉభయ తెలుగు రాష్ట్రాలను వేదికగా చేసుకోవడం వాహనదారులకు అమృత కలశంగా మారింది అని చెప్పవచ్చు. లైఫ్ హెల్త్ మరియు జనరల్ ఇన్సూరెన్స్ లతో పాటు ట్రావెల్, హోం,షాప్, ఇండస్ట్రియల్ గ్రూప్,పి ఏ, బైక్, కార్, ఆటో,వ్యాన్ తదితర భీమాలను ఒకే గొడుగు క్రింద అందించేందుకు ముందుకు వచ్చినట్లు నిర్వాహకులు మీడియా సమావేశంలో తెలియజేశారు. ఈ సువర్ణ అవకాశాన్ని సకల జనులు వినియోగించుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# ప్రజల స్వేచ్ఛ జీవితాల కోసం ...పాలనలో మార్పురావాలి!

**ప్రభుత్వ మతోన్మాద విధానాలలో మార్పు రావాలి!!**
**నగర సమగ్రాభివృధికి నిధులు కేటాయించి.**
**నగర అభివృధికి తోడ్పడాలి -సిపిఐ**




**విజయవాడ, ఆగష్టు 11 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఏ ఉద్దేశంతో ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసి పరాయి పాలన నుండి విముక్తి కలిగించి దేశ సంపూర్ణ స్వతంత్రాన్ని సాధించారో నేడు పాలకులు ఆ లక్ష్య సాధన అందని ద్రాక్షగా మార్చి ప్రజలు జీవితాలలో స్వేచ్ఛను హరించే విధానాలు నశించి ప్రజల స్వేచ్ఛ జీవితాల కోసం...పాలనలో మార్పురావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ పిలుపునిచ్చారు. సీపీఐ జాతీయ సమితి పిలుపు మేరకు బద్లావ్ జరూరీ హై-మార్పు కావాలి' పేరుతో ఆగష్టు 6 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్న ప్రచార పాదయాత్రలలో భాగంగా విజయవాడ నగరంలో సిపిఐ విజయవాడ నగర సమితి ఆధ్వర్యంలో నగర వ్యాప్తముగా జరుగుతున్న పాదయాత్రలో భాగంగా 6వ రోజైన ఈ రోజు సాయంత్రం సిపిఐ నగర కార్యదర్శివర్గ సభ్యులు బుట్టి రాయప్ప అధ్యక్షతన ఏలూరు లాకుల సమీపంలోని కరుణ హోటల్ నుండి పప్పులమిల్లు, కేందారేశ్వరపేట, శాంతినగర్ మీదుగా రాఘవేంద్ర థియేటర్ వరకు సాగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ మాట్లాడుతూ దేశ రాజకీయాల్లో మార్పు రావాలి.. ప్రజాస్వామిక విధానాలు అమలు చేయడంలో మార్పు రావాలని అన్నారు. 'నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో మార్పు రావాలి. మతోన్మాదాన్ని వ్యతిరేకించడంలో మార్పు రావాలి. రాజ్యాంగ హక్కులను పరిరక్షించడంలో మార్పు రావాలి. ఎన్నికల విధానంలో మార్పు రావాలి. ధరల పెరుగుదలను అరికట్టడంలో మార్పు రావాలి. ధరల పెరుగుదలను అరికట్టడంలో మార్పు రావాలి. ఆర్థిక విధానాల అమలులో మార్పు రావాలి. కష్టించి పని చేసే శ్రమ జీవుల జీవితాల్లో మార్పు రావాలి. ఇవన్నీ జరగాలంటే 12 ఏళ్లుగా ఢిల్లీ గద్దెపై కూర్చుని నియంతృత్వ విధానాలను అమలు చేస్తున్న బీజేపీని అధికారం నుంచి మార్చివేయాలి' అని చెప్పారు. ఇందుకోసం దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో భారీ ప్రచార పాదయాత్రలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని మోదీ ప్రభుత్వ నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసించాలని పిలుపునిచ్చారు. ప్రజల స్వేచ్ఛ జీవితాన్ని హరిస్తూ వారు ఏమి తినాలో, ఏమి కట్టాలో, ఏమి చదవాలో, ఎక్కడ తిరగాలో, ఆఖరికి వారి వ్యక్తిగత విషయాలను కూడా నిర్దేశిస్తూ ప్రభుత్వాలు స్వత్రానికి పూర్వం ఉన్న రోజులను గుర్తు చేస్తూ ప్రశించే వారిపై దాడులు నిర్వహిస్తూ ప్రజలను బానిసలుగా మారుస్తున్న ప్రభుత్వాల వైఖరిలో మార్పు రావాలి అని డిమాండ్ చేసారు. దేశంలో సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని, నిత్యావసర సరుకులు ధరలు ఆకాశాన్నంటుతున్నాయని, బ్లాక్ మార్కెటింగ్ వ్యవస్థ విజృంభించి ప్రజలను దోచుకుంటోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తున్నారని, మతాలు, జాతుల మధ్య తగువులు పెట్టి దేశాన్ని భ్రష్టుపట్టిస్తున్నారని, రాజ్యాంగంలోని లౌకిక రాజ్యం అన్న పదాన్నే తొలగించి మాత పరమైన రాజ్యస్థాపనే లక్ష్యంగా ఈ ప్రభుత్వం పనిచేస్తుందని ధ్వజమెత్తారు. విద్యా వ్యవస్థలో అనేక లోపాలు జరుగుతున్నాయని, పేపర్ లీకేజీలు పెరిగిపోయాయని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మరోవైపు ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని మోదీ చేతులెత్తారని, ఆయన ప్రభుత్వం అనుసరిస్తున్న విధ్వంసకర విధానాల వల్ల 5లక్షల చిన్న, పెద్ద పరిశ్రమలు మూతపడ్డాయని లక్షాది మంది రోడ్డుపాలయ్యారని ఆందోళన వ్యక్తంచేశారు. నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరిగిపోయాయని, గిట్టుబాటు ధరలు లేక రైతులు అల్లాడుతున్నారని చెప్పారు. తాము పండించిన పంటలకు కనీస ధరలు లభించక సగటున రోజుకు 31 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అదేవిధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్రానికి భజన చేయడంల మునిగిపోయిందని మండిపడ్డారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఊసరవెల్లి రాజకీయాలు చేస్తూ ఏ అంటే అమరావతి, పి అంటే పోలవరం అంటూ ప్రజలను భ్రమింపజేస్తున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోకుండా కార్పొరేట్లకు దోచిపెట్టే విధానాలను అమలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. అందువల్ల ఈ ప్రభుత్వ, పరిపాలన విధానాల్లో మార్పు రావాలని ప్రజల్లోకి వెళుతున్నామని వివరించారు. ప్రజలు కూడా ఆలోచించి భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే పాదయాత్రల్లో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయడం ద్వారా పాలకులపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు దోహదపడాలని కోరారు. నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ విజయవాడ నగర అభివృద్ధి జరిగింది అంటే అంది కేవలం కమ్యూనిస్టుల పాలనా కాలంలోనే అని అన్నారు. కొండా ప్రాంతాలలో ఇళ్ల పట్టాలు వచ్చినవి అన్నా, ప్రజలకు మౌలిక వసతుల కల్పనవంటి అనేక అంశాలపై కమ్యూనిస్టులు ఆనాడు దీర్ఘకాలిక ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని చేసిన అభివృద్ధి తప్ప మరొకరి పాత్ర ఏమి లేదని అన్నారు. కమ్యూనిస్టు పార్టీ నుండి పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులుగా పని చేసిన తమ్మిన పోతరాజు గాని, ఉప్పలపాటి రామచంద్రరాజు గాని, కె.సుబ్బరాజు గాని, షేక్ నాసర్ వలి గాని చేసిన కృషి ఫలితంగా ఈనాడు కొండప్రతాలలో నివాసితున్న ప్రజలకు ఇళ్లపట్టాలుగాని, రోడ్లు, మెట్లు,మంచి నీటి వసతి,అండర్ గ్రౌండ్ డ్రైనేజి వ్యవస్థ వంటి అనేక మౌలిక వసతులకు కృషి చేసారు. కానీ నేడు ఉన్న ప్రజా ప్రతినిధులు ఎన్నికల సమయంలో తప్ప ఇంకా ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉన్నాడని పరిస్థితి చూస్తున్నామని. ఇటువంటి పరిస్థితిలో రానున్న నగర పాలక సంస్థల ఎన్నికలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటు పడే కమ్యూనిస్టులను ఎన్నుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కమ్యూనిస్టులకు నగర పాలక సంస్థలో సరైన ప్రాతినిధ్యం లేనందువల్ల గత కొన్నేళ్లుగా పాలకుల నిర్లక్ష్యానికి గురిందని, విజయవాడ నగర సమగ్ర అభివృద్ధి కోసం వెంటనే రూ.50వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నగరంలో అవసరమైన ప్రాంతాల్లో ఫ్లై ఓవర్లు నిర్మించాలని, నగరంలోని ఇళ్ళు లేని పేదలకు ఎన్నికల హామీ మేరకు 2 సెంట్ల నివాస స్థలం, ఇంటి నిర్మాణకి 5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని, కొండ ప్రాంతాల ప్రజల ఇళ్లకు నామమాత్రపు ధరకే రిజిస్ట్రేషన్ చేయాలని, ఇతర అన్ని సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ పాదయాత్ర స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత భారీ ఉద్యమాన్ని చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర సహాయ కార్యదర్శి నక్క వీరభద్రరావు, మూలి సాంబశివరావు, పంచదార్ల దుర్గాంబ, తాడి పైదయ్య, కొట్టు రమణారావు, సంగుల పేరయ్య, నగర కార్యవర్గ సభ్యులు తునాం వీరయ్య, లంకా గోవిందరాజులు, నగర నాయకులు కాళ్ళ చినప్ప, పి.తాతారావు, మూలి శ్రీమానారాయణ, రాచకుల శ్రీనివాసరావు, ఆర్. పిచ్చయ్య , పసిడికత్తులు రాము, పి.రాజు, ఎఐటియుసి నాయకులు కె. ఆర్.ఆంజనేయులు, బెవర శ్రీనివాసరావు, ఆర్. ప్రభుదాస్, మహిళా సమాఖ్య నాయకులు బంక ఝాన్సీ, డి.సీతారావమ్మ, డి.రవణమ్మ, నీలపు భాగ్యలక్ష్మీ, అనిత, షైనీ, ఎ ఐ వై ఎఫ్ నాయకులు వెంకీ, మోహన్, రవి, తదితరులు పాల్గొన్నారు.

# వరిలో మెరుగైన యాజమాన్యం పద్ధతులపై అవగాహన



**కంకిపాడు, ఆగష్టు (వార్తా ప్రభ, ప్రతినిధి)**వ్యవసాయ యాజమాన్యం మరియు పంట రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై రైతులకు డి డి ఏ కే శ్రీనివాసరావు సూచనలు చేశారు. కంకిపాడు మండలం,పునాదిపాడు గ్రామంలోని రైతు సేవ కేంద్రం వద్ద రైతులకు వ్యవసాయ యాజమాన్యం మరియు వరి పంటలో రక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలపై కృష్ణా జిల్లా వ్యవసాయ శాఖ డి డి ఏ కే. శ్రీనివాసరావు, పామర్ డివిజన్ ఏ డి ఏ బి. స్వర్ణలత, ఏవో వి పద్మజ, మండల వ్యవసాయ శాఖ అధికారి ఉషారాణి. సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూపొలంలో నుంచి నీటిని పూర్తిగా తీసేసిన తర్వాతే కలుపు మందు స్ప్రే చేయాలి. ఆ తర్వాత రెండు రోజులకు తిరిగి నీరు పెట్టాలి, కలుపు మొక్కలకు 3 లేదా 4 ఆకులు ఉన్నప్పుడు కలుపు నివారణ మందులు స్ప్రే చేస్తే అవి సమర్థవంతంగా పనిచేస్తాయన్నారు. రెండో కోటా కింద కాంప్లెక్స్ ఎరువుల జోలికి వెళ్లకుండా యూరియా, పొటాష్ మాత్రమే వాడాలి,పొలంలో నీరు తీసేసి, బురద పదును ఉన్నప్పుడు ఎరువులు వేసి, 2 లేదా 3 రోజుల తర్వాత నీరు పెట్టడం వల్ల ఎరువులు మొక్కకు బాగా పడతాయి. చిగురు దశలో కూడా యూరియా, పొటాష్ వాడటం వల్ల గింజ నాణ్యత, క్వాలిటీ పెరగడంతో పాటు మొక్కలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని తెలిపారు. నాట్లు వేసినప్పటి నుండి పొలంలో మొన తిరిగే వరకు దాదాపు 5 సెంటీమీటర్ల నీరు ఉండేలా చూసుకోవాలి. పిలక దశలో ఎక్కువ నీరు ఉంటే పిలకలు కుళ్ళిపోయే (అవిసిపోయే) ప్రమాదం ఉంది. కాబట్టి కేవలం ఒక అంగుళం లోతు నీరు మాత్రమే ఉంచాలన్నారు. చిగురు నుండి గింజ పాలుపోసుకునే దశ ఈ సమయంలో మళ్ళీ 5 సెంటీమీటర్ల నీరు అవసరం. నీటి ఎద్దడి వస్తే గింజ సరిగా పాలుపోసుకోదు. వాతావరణం వేడిగా ఉండటం వల్ల దోమ, ఆకుముడత వంటి పురుగులు ఆశించే అవకాశం ఎక్కువ. కాబట్టి పంటను ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ,గ్రామస్తులు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్దూరు గ్రామంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం



**కంకిపాడు ఆగష్టు (వార్తా ప్రభ, ప్రతినిధి)**ప్రతి ఇంటి గడపకు కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం ప్రజల ముందుకు తీసుకు వెళ్తున్నామని ఎమ్మెల్యే బోడె ప్రసాద్ అన్నారు. పెనమలూరు నియోజకవర్గంలోని ముద్దూరు గ్రామంలో ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కృష్ణా జిల్లా టిడిపి అధ్యక్షులు వీరంకి గురుమూర్తి పాల్గొని గ్రామంలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటూ కూటమి ప్రభుత్వం రెండు సంవత్సరాలలో అందించిన సంక్షేమం, అభివృద్ధి ఫలాలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూకూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నాం. అదే సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను స్వయంగా తెలుసుకొని, వాటిని పరిష్కరించేందుకు అవసరమైన చర్యలను గుర్తిస్తున్నామన్నారు .ఇప్పటికే పెనమలూరు నియోజకవర్గంలో 41,500కు పైగా గృహాలను సందర్శించడం జరిగింది. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోనే పెనమలూరు నియోజకవర్గం ఇంటింటి కార్యక్రమంలో ముందంజలో ఉండటమే కాకుండా, జిల్లాలో కూడా అగ్రస్థానంలో నిలిచింది. ఇది స్థానిక నాయకులు, కార్యకర్తల సమష్టి కృషికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమాన్ని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి క్లస్టర్ యూనిట్, క్లస్టర్ కన్వీనర్, మండల పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరిపైనా ఉంది. ప్రతి ఇంటి గడపను తట్టి ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజలకు వివరించడంతో పాటు, ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు. బోడె ప్రసాద్ నాయకత్వంలో పెనమలూరు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో రోడ్లు, వీధి దీపాలు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ, తాగునీరు వంటి మౌలిక వసతుల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. విజయవాడ నగరానికి అత్యంత సమీపంలో ఉన్న పెనమలూరు నియోజకవర్గాన్ని భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి, రాష్ట్రంలోనే ఒక మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలన్నదే ఎమ్మెల్యే బోడె ప్రసాద్ లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి చేసిన పనులను ప్రజలకు తెలియజేయడం మాత్రమే కాదు... ప్రజల గడపకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకోవడం, పరిష్కారం చూపించడం, అభివృద్ధిని మరింత వేగవంతం చేయడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ నియామకాలు పారదర్శకం.. వైసీపీ ఆరోపణలు అసత్యం

● కొడాలి నాని వ్యాఖ్యలను ఖండించిన స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు..



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** నియోజకవర్గంలో నిన్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని ఆధ్వర్యంలో డీఎస్సీ నియామకాల్లో అవకతవకలు జరిగాయని చేపట్టిన నిరసన ర్యాలీపై, కూటమి ప్రభుత్వంపై ఆయన చేసిన వ్యాఖ్యలపై స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ మజ్జాడ నాగరాజు తీవ్రంగా స్పందించారు.

**"పారదర్శకంగా చేపట్టిన నియామకాలు"..** 2025 డీఎస్సీ నియామకాలను కూటమి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా, పారదర్శకంగా నిబంధనల ప్రకారం చేపట్టిందని మజ్జాడ నాగరాజు తెలిపారు. ఈ నియామకాలకు సంబంధించిన పూర్తి వివరాలను ఆయన వెల్లడించారు. మొత్తం డీఎస్సీ పోస్టులు : 16,347, దరఖాస్తు చేసిన వారు : 5,77,675, పరీక్ష రాసిన వారు : 3,36,300, అర్హత / ఎంపిక పొందిన వారు : 15,941 "ఎంపికైన 15,941 మంది అభ్యర్థుల్లో ఎవరూ కూడా మాకు అన్యాయం జరిగిందని చెప్పలేదు. అంతా నిబంధనల ప్రకారమే జరిగింది" అని ఆయన స్పష్టం చేశారు.

**"నిరుద్యోగులకు ఉద్యోగాలు జీర్ణించుకోలేక వైసీపీ అసత్య ప్రచారం"..** కూటమి ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తుండడం వైసీపీ పార్టీకి జీర్ణం కావడం లేదని, అందుకే అసత్య ప్రచారాలు చేస్తోందని ధ్వజమెత్తారు. "ఏ సంఘటనే జరగకుండా సీబీఐ ఎంక్వైరీ కావాలని కోరడం గొడ్డలి పార్టీకే చెల్లింది" అని ఎద్దేవా చేశారు.

**కొడాలి నానిపై నిలదీత.. :** కొడాలి నానిపై మజ్జాడ నాగరాజు ప్రశ్నల వర్షం కురిపించారు. "మీ నాయకుడు అంత దమ్మున్న వ్యక్తి అయితే వివేకానంద రెడ్డి కేసు విషయంలో సీబీఐని ఎందుకు అడ్డుకున్నారు?" అని ప్రశ్నించారు. "తల్లికి, చెల్లికి అన్యాయం చేసిన వ్యక్తి నిరుద్యోగులకు, రాష్ట్రానికి మంచి జరగాలని కోరుకుంటాడని ఎవరైనా నమ్ముతారా?" అని విమర్శించారు.

**కూటమి నేతలపై అసత్య ప్రచారాలను ఖండన..** డీఎస్సీ నియామకాల విషయంలో కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పనిచేసిందని, దాన్ని వైసీపీ జీర్ణించుకోలేక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పై అసత్య ప్రచారాలు చేస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలియజేశారు.

# ఘనంగా ఆం.ప్ర. రాష్ట్ర బిజెపీ అధ్యక్షుడు మాధవ్ జన్మదిన వేడుకలు

● బిజెపీ గుడివాడ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ..



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జన్మదినోత్సవ సందర్భంగా భారతీయ జనతా పార్టీ గుడివాడ పట్టణ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ధనియాల పేట లో గల ప్రణవాశ్రమం లోని విద్యార్థులకు పుస్తకాలు, స్వీట్లు పంచారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) మాట్లాడుతూ కార్యకర్త స్థాయి నుంచి రాష్ట్ర అధ్యక్షుడిగా అంచలంచలా ఎదుగుతూ ఈరోజు మా అందరికీ మార్గదర్శకంగా ఉంటూ రాష్ట్రంలో బిజెపిని బలోపేతం చేస్తున్న మాధవ్ మరిన్ని పదవులు అధిరోహించి వారి ఆధ్వర్యంలో బిజెపిని మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. జిల్లా ఉపాధ్యక్షులు అంగడాల సతీష్ మాట్లాడుతూ మాధవ్ రాష్ట్ర అధ్యక్షులు అయిన తర్వాత సారధ్యం అనే కార్యక్రమం ద్వారా ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి పార్టీని ముందుకు తీసుకెళ్తున్నారని తెలియజేశారు. గుడివాడ నియోజకవర్గ ఎస్ఐఆర్ ఇంచార్జి ఎర్రపోతు అర్జున్ మాట్లాడుతూ మాధవ్ చిన్నప్పటి నుంచి ఆర్ఎస్ఎస్ లో ఎదిగి భారతీయ జనతా పార్టీలో అనేక పదవులు అధిరోహించి మా అందరిని మార్గదర్శకంగా నిలిచారన్నారు. లింగం చిట్టిబాబు మాట్లాడుతూ పార్టీని ముందుకు తీసుకెళ్లడంలో మాధవ్ పాత్ర కీలకంగా ఉందని పేర్కొన్నారు. పట్టణ అధ్యక్షులు మాచర్ల రామకృష్ణ, యువమోర్చా జిల్లా కార్యదర్శి జి ఫణి కుమార్ సోషల్ మీడియా ఇన్చార్జి గోపి తదితరులు పాల్గొని మాధవ్‌కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఆపద సమయంలో అప్రమత్తతే ఆయుధం..

●అగ్నిప్రమాద నివారణపై విద్యార్థులకు ప్రత్యక్ష శిక్షణ

● విద్యార్థుల్లో అగ్ని భద్రతపై అవగాహన పెంపొందించేందుకు గుడివాడ ఫైర్ సిబ్బంది ప్రత్యేక డెమోలు..




**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** అగ్నిప్రమాదాలు సంభవించిన సమయంలో భయాందోళనలకు గురికాకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించడం, ప్రమాదాలను ముందుగానే గుర్తించి నివారించడం వంటి అంశాలపై విద్యార్థుల్లో అవగాహన కల్పించేందుకు గుడివాడ అగ్నిమాపక కేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం పలు పాఠశాలల్లో ప్రత్యేక అగ్ని భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని నారాయణ టెక్నో స్కూల్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్, సిద్ధార్థ హై స్కూల్, నిర్మలా రైన్‌బో స్కూల్, లలిత విద్యానిలయం, విద్యానికేతన్ జు.వీ. స్కూళ్లలో ఈ కార్యక్రమాలను నిర్వహించి విద్యార్థులు, ఉపాధ్యాయులకు అగ్ని ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది విద్యుత్ షార్ట్‌సర్క్యూట్, గ్యాస్ లీకేజీ, మండే పదార్థాల వల్ల సంభవించే అగ్ని ప్రమాదాలపై వివరించారు. అలాగే అగ్నిమాపక సిబ్బంది ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల వినియోగంపై ప్రత్యక్ష ప్రదర్శన నిర్వహించి, వివిధ రకాల మంటలను ఏ విధంగా నియంత్రించాలో విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా గ్యాస్ సిలిండర్ నుంచి మంటలు వచ్చినప్పుడు ఎలా స్పందించాలి, విద్యుత్ పరికరాల వద్ద అగ్ని ప్రమాదం సంభవించినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలను ప్రాక్టికల్ డెమో ద్వారా చూపించారు.

# ఆంధ్ర రాష్ట్ర ఖో-ఖో పోటీలకు కృష్ణాజిల్లా స్థాయి క్రీడాకారుల ఎంపిక



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** అమరావతి ఛాంపియన్షిప్ 2026 క్రీడ సంబరాలలో కృష్ణాజిల్లా 7 నియోజకవర్గ స్థాయిలో ఖో-ఖో విభాగంలో డాక్టర్ కేకేఆర్ గౌతమ్ కాన్సెప్ట్ క్రీడా ప్రాంగణంలో పోటీలు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎన్టీఆర్ స్టేడియం వైస్ చైర్మన్, కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, గౌతమ్ కాన్సెప్ట్ స్కూల్ డైరెక్టర్ కె. అవినాష్ చీఫ్ పాట్నర్ కృష్ణాజిల్లా ఖో-ఖో సంఘ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. 23 సంవత్సరాల విభాగంలో పురుషులు మరియు స్త్రీలు 17 సంవత్సరాల బాలుర మరియు బాలికల విభాగంలో 300 మంది క్రీడాకారులు మరియు 60 మంది అధికారులు పాల్గొనడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు 29 జాతీయ క్రీడల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని ఆంధ్ర రాష్ట్ర ఖో-ఖో సంఘ అధ్యక్షులు మడక ప్రసాద్ ఒక ప్రకటనలో తెలియజేశారు. దీనికి సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు హరి నారాయణ, రాంబాబు, శ్రీనివాసరావు, మేరా సాహెబ్, రవిబాబు సోమేశ్వరరావు, జయ మాంటిస్సోరి వ్యాయామ ఉపాధ్యాయుడు మడక సత్యాన్వేష్, రెడ్డి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమగ్ర వికాసంలో గ్రంథాలయాల పాత్ర కీలకం



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** లైబ్రేరియన్స్ డే సందర్భంగా అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి TSR & ERR ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పామర్రు లైబ్రేరియన్ కె. కుసుమ కుమారి అతిథి వక్తగా హాజరై విద్యార్థులకు, అధ్యాపకులకు గ్రంథాలయ ప్రాముఖ్యత, పఠన సంస్కృతి, విజ్ఞాన సముపార్జనలో గ్రంథాలయాల పాత్ర తదితర అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడంతో పాటు పుస్తక పఠనాన్ని నిత్య జీవితంలో భాగంగా చేసుకునేలా ప్రోత్సహించేందుకు రీడర్స్ క్లబ్ నిర్వహిస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని కళాశాల ప్రిన్సిపాల్ డా. పి.జె.ఎస్. కుమార్ తెలిపారు. కళాశాల గ్రంథాలయాధికారిణి వైస్ ప్రిన్సిపాల్ బి.ఎస్.ఎస్. పద్మజ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు 12న లైబ్రేరియన్స్ డేను ప్రముఖ గ్రంథాలయ శాస్త్రవేత్త డా. ఎస్.ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని నిర్వహించుకుంటున్నామని, గ్రంథాలయాల అభివృద్ధికి, గ్రంథాలయ శాస్త్రానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమైనవి అన్నారు. ఈ సందర్భంగా రీడర్స్ క్లబ్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న విద్యార్థినులు ఎల్.ఎన్. తేజశ్రీ (II B.Sc. Mathematics), ఎం. లీలా రాణి (II MBA), జి. దేవి (II B.Sc. Mathematics), పి. సుభాషిణి (II B.Sc. Computer Science) లను అభినందించి సర్టిఫికెట్లు, పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, కళాశాల గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అట్లూరి.. కి నివాళులర్పించిన మానవతా సభ్యులు..



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** మానవతా సభ్యుడు అట్లూరి వెంకటేశ్వరావు (లాయర్) నిన్న గుండెపోటుతో మరణించడం జరిగినది. వారి పార్థివ దేహానికి సోమవారం ఉదయం 8 గంటలకు మానవతా సభ్యులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మానవత చైర్మన్ ఆత్మీయ నైతిక సహకార కమిటీ చైర్మన్ అయిన పిన్నమనేని వేణుగోపాలరావు, సెక్రెటరీ చింతలూరి సత్యనారాయణ, డైరెక్టర్ పిన్నమనేని రామచంద్ర రావు, సభ్యులు కంఠమనేని ప్రసాద్, మండా చటర్జీ, రమేష్, బొబ్బ శ్రీనివాసరావు, లింగం శివ ప్రసాద్, అర్బన్ బ్యాంకు ప్రసాద్, శ్రీనివాసరావు తదితర మానవతా సభ్యులు విచ్చేసి లాయర్ కి ఘన నివాళులు అర్పించారు. వారి ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ఇవ్వాలని గుడివాడ మానవత సంస్థ ఆకాంక్షిస్తూ.. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని ప్రకటించింది.

# మాతృశ్రీ, శిశు సంక్షేమానికి ప్రాధాన్యం

## జిల్లాలో 18 నూతన 102 'తల్లి బిడ్డ' వాహనాలు ప్రారంభం





**కాకినాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో మాతా, శిశు మరణాలను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా 500 వాహనాలను అందుబాటులోకి తేగా, అందులో జిల్లాకు 18 వాహనాలు కేటాయించారు. తల్లి బిడ్డ ఎక్స్‌ప్రెస్' (102) నూతన వాహనాల సేవలు జిల్లాలో స్థానిక శాసనసభ్యులు వనమాడి కొండబాబు, జిల్లా కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌లతో కలిసి 18 నూతన 102 వాహనాలను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నరేంద్ర ప్రసాద్, సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు మాట్లాడుతూ గర్భిణులను ప్రసవం కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకురావడానికి, ప్రసవానంతరం తల్లులను, నవజాత శిశువులను సురక్షితంగా తిరిగి వారి ఇళ్లకు చేర్చడానికి ఈ వాహనాలు ఉచితంగా సేవలందిస్తాయి. ఈ నూతన సాంకేతికతతో రూపుదిద్దుకున్న ఈ వాహనాల్లో ప్రయాణికుల భద్రత కోసం 6 ఎయిర్‌బ్యాగ్‌లను అమర్చారు. ప్రయాణ సమయంలో ఏదైనా ప్రమాదం లేదా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే సమాచారం అందించేందుకు ప్రత్యేక 'ఎమర్జెన్సీ అలర్ట్ బటన్' ఏర్పాటు చేశారు. ఇది నొక్కిన వెంటనే నేరుగా రాష్ట్రస్థాయి కంట్రోల్ రూమ్‌కు సమాచారం చేరుతుంది. అధిక ముప్పు (హై-రిస్క్) ఉన్న ప్రసవాలు, రక్తమార్పిడి అవసరమైన గర్భిణులు మరియు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన వారికి ఈ సేవలు ఎంతో మేలు చేస్తాయని అన్నారు ఈ సేవలు కావాల్సిన గర్భిణులు నేరుగా కాకుండా, తమ పరిధిలోని ఏఎన్ఎంలు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు లేదా గ్రామ మెడికల్ ఆఫీసర్ల ద్వారా వాహనాలను బుక్ చేసుకోవాల్సి ఉంటుంది. గర్భిణులు, వారి కుటుంబ సభ్యులు డాక్టర్లు, వాహన ప్రతినిధుల నంబర్లను అందుబాటులో ఉంచుకుని ఈ 102 సేవలను సద్వినియోగం చేసుకోవాలని అధికారులు కోరారు. ఉచిత వాహన సేవలను అందుబాటులోకి తెచ్చినందుకు జిల్లా ప్రజల తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి, రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రికి అధికారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ సూపరింటెండెంట్ లావణ్య కుమారి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి అనిత,పిహెచ్‌సి మెడికల్ ఆఫీసర్లు మరియు ఇతర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# చలో ఢిల్లీ విజయవంతం చేయాలి - సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి పిలుపు




**రాజాం,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** బిజెపి ప్రజా వ్యతిరేక పాలన నిరసిస్తూ సెప్టెంబర్ ఒకటి చలో ఢిల్లీ ,ఆగష్టు 6 నుండి 15వ తారీఖు వరకు పాదయాత్రలో భాగంగా రాజాం నియోజకవర్గం కేంద్రం లో అంబేద్కర్ జంక్షన్ నుండి పాలకొండ రోడ్డు, శ్రీనివాస థియేటర్ రోడ్డులో పాదయాత్ర మంగళవారం నిర్వహించారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు , నియోజవర్గ కార్యదర్శి ఉల్లాకుల నీలకంటేశ్వర యాదవ్ అధ్యక్షతన అధ్యక్షతన పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఒమ్మి రమణ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ, దేశవ్యాప్తంగా బిజెపి పార్టీ కార్పొరేట్ శక్తులకు పెట్టుబడిదారులకు కొమ్ముగాస్తూ వేల ఎకరాలు భూమి ధారతత్వం చేస్తూ ఉన్నారు . అదేవిధంగా ఆదాని అంబానీ రిలయన్స్ కంపెనీలకు వేల కోట్లు రుణ మాఫీలు చేసి ప్రజలపై భారాలు వేస్తున్నారు అదేవిధంగా నిత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి పెట్రోల్ డీజిల్ ధరలు గ్యాస్ ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయి వీటన్నిటినీ పక్కనపెట్టి కులాలు మతాలు మధ్య చిచ్చుపెట్టి ప్రజా సమస్యలను పక్కనపెట్టి మతపరమైన విద్వేషాలను రెచ్చగొడుతున్నారు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కేంద్రంలో మోడీ ఏమి చెబితే దాని వత్తాసు పలుకుతూ ప్రజా సమస్యలు గాలికి వదిలేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పక్కనపెట్టి రామ్ పథకం తీసుకొచ్చి ఉపాధి కూలీల కడుపు కొడుతున్నారు ఇప్పటికే రాష్ట్రంలో దాదాపు వివిధ జిల్లాల నుండి ఉపాధి కూలీలు వలసలు పోతున్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బుగత అశోక్ మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చినప్పటి నుండి అనిల్ అంబానీ, ఆదానీ, టాటా, రిలయన్స్ కంపెనీలకు వేల కోట్లు అప్పు మాఫీ చేసి ప్రజలపై భారం మోపుతున్నారని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పురశీ అప్పారావు మాట్లాడుతూ మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసేసి రామ్ పేరుతో కొత్త పథకం పెట్టి ఉపాధి కూలీల కడుపు కొడుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గ సిపిఐ సహాయ కార్యదర్శి సింగారపు కనకరాజు , ఎచ్చర్ల ప్రసాద్, నెయ్యిల ప్రకాష్ , సన్యాసినాయుడు తదితరులు పాల్గొన్నారు

# పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయిని మునగాల పద్మ కి ఘన సత్కారం..



**పెడన,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** పవిత్రమైన ఉపాధ్యాయ వృత్తిని స్వీకరించి అలుపెరుగని కృషితో దాదాపు 37 సంవత్సరాలు పాటు అజ్ఞానపు చీకట్లను పాల ద్రోలి వందలాది విద్యార్థుల జీవితాల్లో జ్ఞాన జ్యోతులను వెలిగించిన ఉత్తమ ఉపాధ్యాయిని మునగాల పద్మ అని ఎం ఈ ఓ సలోమి అన్నారు. కలంకారికి ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన పెడన వాస్తవ్యులైన నేత కుటుంబానికి చెందిన కీర్తిశేషులు మునగాల పిచ్చయ్య వెంకట సుబ్బమ్మ దంపతుల మూడవ సంతానం అయిన మునగాల పద్మ మచిలీపట్నంలోని బైరాగి పాలెం ప్రాథమిక పాఠశాలలో 1989 లో ఎస్ జి టీ గా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు. తదుపరి గూడూరులోని రాయవరంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో 10 సంవత్సరాలు పోలవరం ప్రాథమికోన్నత పాఠశాలలో 9 సంవత్సరాలు మచిలీపట్నం చిన్నపురం పాఠశాలలో 8 సంవత్సరాలు పనిచేసి పెడనలో 2017 లో చెన్నూరు మెయిన్ పాఠశాలలో 2021 వ సం లో దక్షిణ తెలుగు పాలెం పాఠశాలలో ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులుగా విశిష్టమైన సేవలను అందించి చిన్నారుల భవితకు పటిష్టమైన పునాదిని వేటలో శక్తివంచన లేకుండా తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తించారని ఎంఈఓ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ హరనాథ్ మాజీ కౌన్సిలర్ జయేష్ ఎస్ ఎం సి చైర్మన్ సీతారామ రాజుస్థానికులు నాగేంద్రం రామకృష్ణ, ఉపాధ్యాయ సిబ్బంది కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# ఈవ్ టిజింగ్, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలి



**గుడివాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** యువత డ్రగ్స్‌కు, ఈవ్ టిజింగ్‌కు దూరంగా ఉండలని ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు అన్నారు. స్థానిక హోలిక్రాస్ స్కూల్‌లో విద్యార్థులకు ట్రాఫిక్ ఎస్ఐ నాగరాజు కృష్ణా జిల్లా ఎస్పి విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు, గుడివాడ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఈవ్ టిజింగ్, డ్రగ్స్ రోడ్డు భద్రత, మైనర్ డ్రైవింగ్‌లపై అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ మోసాలు, సోషల్ మీడియా వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురైనప్పుడు డయల్ 112కి కాల్ చేయాలని, ఆన్లైన్ మోసాలకు సంబంధించి 1930కి కాల్ చేయాలని సూచించారు.

# ఈ నెల 26న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

**జి.కొండూరు,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండల పరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశం ఈ నెల అనగా 19 ఆగష్టు 2026వ తేదీ బుధవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.శ్రీనివాసరావు ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ వేములకొండ లక్ష్మీ తిరుపతమ్మ అధ్యక్షతన జరిగే సర్వసభ్య సమావేశం ఉదయం 10.00 గంటలకు ప్రారంభమవుతుందని తెలియజేశారు. ఈ సమావేశానికి ప్రజాప్రతినిధులు,అన్ని శాఖల అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎంపీడీవో కోరారు.

# గాదే సాయి కృష్ణ అదృశ్యం కేసులో నిందితులకు ఆగస్టు 25 వరకు రిమాండ్ పొడిగింపు

**విజయవాడ లీగల్, ఆగష్టు 11 (వార్తాప్రభ) :** రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కృష్ణలంకకు చెందిన గాదె సాయికృష్ణ అదృశ్యం కేసులో రాజమండ్రి సెంట్రల్ జైలులో రిమాండ్‌లో ఉన్న సిఐ నాగరాజుతోపాటు వివిధ జైళ్లలో ఉన్న ఎ2 పోతర్లంక అశోక్‌కుమార్, ఎ3 జంగం నాని, ఎ5 కైతేపల్లి బాబూరావు, ఎ6 గొరిపర్తి సాంబయ్యలను మంగళవారం పోలీసులు న్యాయస్థానంలో వర్చువల్‌గా హాజరుపరిచారు. విచారణ అనంతరం 2వ అదనపు జ్యుడీషియల్ ఫస్టుక్లాస్ మేజిస్ట్రేట్ న్యాయమూర్తి ఎస్.శ్రీకాంత్ ఈనెల 25వ తేదీ వరకు రిమాండ్ పొడిగిస్తూ ఆదేశాలు జారీచేశారు. ఇదే కేసులో ఎ1 నాగరాజుకు బెయిల్ మంజూరుచేయాలని కోరుతూ ఆయన తరపు న్యాయవాది జి.సాంబశివరావు న్యాయస్థానంలో పిటీషన్ దాఖలు చేశారు.

# మచిలీపట్నం నుండి ఏటి మొండి పల్లిపాలెం కు ఆర్టీసీ బస్సు సౌకర్యం... గ్రామస్తుల హర్షం




**కృత్తివెన్ను,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అలాగే ఎంపీ బాలసౌరి కృషితో ఏటి మొండిపల్లిపాలెం టు మచిలీపట్నం బస్సు రావడం జరిగింది అని మరియు కూటమి కార్యకర్తలు కొప్పాడ ఎంకన్న బాబు తిరుమణి బలరా మూర్తి రాజు వరప్రసాద్ చక్రవర్తి నరసింహ స్వామి మరి కోటను కార్యకర్తలతో పోరాటంతో బస్సు రావడం జరిగింది అని ఈ బస్సు వేసిన ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ కు ఎంపీ బాల సౌరికు మంత్రివర్యులు కొల్లు రవీంద్ర కు చినగొల్లపాలెం తరఫున ధన్యవాదాలు తెలియజేస్తున్నాను

# పొలం పిలుస్తోంది తరగతులకు హాజరైన రైతులు




**విస్సన్నపేట,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రెల గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమలో మండల వ్యవసాయ అధికారిణి నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు. ఏ ఈ ఓ ఉషారాణి రైతు సేవ కేంద్రం మరియు సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

# రామలింగేశ్వర్ నగర్ లో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కరించాలి...

## --ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ కు సిపిఎం నాయకులు వినతి



**విజయవాడ కృష్ణలంక,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసన సభ్యులు గద్దె రామ్మోహన్ రావు రామలింగేశ్వర నగర్ 15 వ డివిజన్ పర్యటన సందర్భంగా సిపిఎం తూర్పు నగర కమిటీ సభ్యులు యన్.నాగేశ్వరరావు,15 వ డివిజన్ కార్యదర్శి జి.కె. ప్రసాద్ కలిసి స్థానిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మెమోరండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం తూర్పు నగర కమిటీ సభ్యులు యన్.నాగేశ్వరరావు మాట్లాడుతూ 15 వ డివిజన్ రామలింగేశ్వర నగర్,గాంధీ కాలనీ పరిసర ప్రాంతాలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి సి.సి రోడ్లు తవ్వారు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు కొన్నిచోట్ల పూర్తయిన రోడ్లు వేయటంలో అలసత్వం జరుగుతుంది దీని వల్ల ఈ ప్రాంత ప్రజలు నడవడానికి ఇబ్బంది గురవుతున్నారు. కొంత మంది వృద్ధులు కింద పడిన దాఖలాలు కూడా ఉన్నాయి.ప్రభుత్వం వెంటనే సి.సి.రోడ్లు పూర్తి చేయాలని కోరారు.అదే విధంగా దాదాపు 35 సంవత్సరాల నుంచి గాంధీ కాలనీ ప్రజలు నివాసమంటున్నారు.ఎన్నికల్లో వాగ్దానం లో భాగంగా ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయిలు కల్పిస్తాం, ఇంటి పన్నులు సమస్యలు పరిష్కారం చేస్తామని అన్నారు.కానీ కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తయిన సమస్యలు పరిష్కారం కాలేదు వెంటనే పూర్తి చేయాలని అదే విధంగా రామలింగేశ్వర్ నగర్ స్మశానం పక్కన ఉన్న కృష్ణానది రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచేందుకు రూ.1.60 లక్షల తో శిలాఫలక వేసి ఎనిమిది నెలలు అవుతున్న అది మాత్రం ప్రారంభం అవ్వలేదు త్వరగతిన రిటైనింగ్ వాల్ ఎత్తు పెంచి వరద ముప్పు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది.

# 160 కి.మీ అల్ట్రా రన్ & సైక్లింగ్ పోస్టర్‌ను ఆవిష్కరించిన రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర






**మచిలీపట్నం,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జాతీయ అథ్లెట్, మోడర్న్ పెంటాథ్లాన్ జాతీయ క్రీడాకారుడు గోవింద్ రాజు కొక్కిరిపాటి (రాజు కె) చేపట్టిన "160 కిలోమీటర్ల అల్ట్రా రన్ ఛ సైక్లింగ్ ఛాలెంజ్" అధికారిక పోస్టర్‌ను రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు మరియు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు శ్రీ కొల్లు రవీంద్ర ఆవిష్కరించారు. ప్రజల్లో దేశభక్తిని పెంపొందించడంతోపాటు ఆరోగ్యం పట్ల అవగాహనను పెంపొందించాలనే గొప్ప లక్ష్యంతో 'రన్ ఫర్ ఫ్రీడమ్ - రైడ్ ఫర్ ప్రైడ్' అనే పవర్ ఫుల్ నినాదంతో చేపట్టిన ఈ అల్ట్రా ఎండ్యూరెన్స్ ఛాలెంజ్ ఘన విజయం సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ నెల 14వ తేదీ సాయంత్రం 5గంటలకు మచిలీపట్నంలోని ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, జెండా వీరుడు తోట నరసయ్య స్వగృహం నుండి విజయవాడ ఇంద్రకీలాద్రి వరకు 80 కిలోమీటర్ల మేర రన్, తిరిగి 15వ తేదీ ఉదయం విజయవాడ ఇంద్రకీలాద్రి నుండి మచిలీపట్నంలోని జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ వరకు 80 కిలోమీటర్ల మేర సైక్లింగ్ నిర్వహించడం నిజంగా సాహసోపేతమైన నిర్ణయమని కొనియాడారు. క్రీడాభిమానులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రాజును ప్రోత్సహించాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పోర్ట్స్ అథారిటీ అధికారిణి ఝాన్సీ, సీనియర్ జర్నలిస్ట్ ముదిగొండ శాస్త్రి, శిష్టకరణ సాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు అక్కమహంతి రాజా తదితరులు పాల్గొన్నారు.

# పలు సంక్షేమ పథకాలు ప్రారంభించిన ఎమ్మెల్యే సత్య ప్రభ





**రౌతులపూడి,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** రౌతులపూడి మండలంలో గంగవరం గ్రామంలో రూ.7లక్షలు సిసి రోడ్లను ప్రారంభం చేసి తద్వారా బలరామపురం గ్రామ శివారులో ఆనుకొని ఉన్న రైస్ మిల్లర్స్ వద్ద సన్న బియ్యం రా బియ్యం ప్రారంభం చేసి లబ్దిదారులకు అందించారు. సామాజిక ఆరోగ్య కేంద్రం వద్ద కొత్తగా ప్రవేశపెట్టిన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనం ప్రారంభం, అనంతరం తహాశీల్దారు కార్యాలయం వద్ద పాస్ పుస్తకాలను రైతులకి అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సత్య ప్రభ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అన్ని సంక్షే పథకాలు ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమానికి తహాశీల్దారు సుధారాణి, డిటి నరేష్,ఎంపీడీవో రామకృష్ణ,టిడిపి నాయకులు తమరాల సత్యనారాయణ, ఎంపీపీ రాజ్యలక్ష్మి, మాజీ ఎంపీపీ యిటంశెట్టి సూర్య భాస్కరు తదితరు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు

## -ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో మంత్రి వాసంశెట్టి సుభాష్



**రామచంద్రపురం, ఆగష్టు 11 (వార్తాప్రభ) :** తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు నిర్వహిస్తున్న "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమంలో భాగంగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ రామచంద్రపురం మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డులో పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించడంతో పాటు, సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలపై వార్డు ప్రజల స్పందనను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటిని తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రభుత్వ అధికారులను ఆదేశించారు. అనారోగ్యంతో బాధపడుతున్న దొమ్మలపాటి నాగలక్ష్మికి రూ.20,000 ఆర్థిక సహాయం అందించడంతో పాటు, అవసరమైన మెరుగైన వైద్యం అందేలా చూస్తానని మంత్రి హామీ ఇచ్చారు. అదేవిధంగా ప్రమాదానికి గురై ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న కొండయ్యపాలెపు వెంకన్న బాబుకు రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మంత్రి సుభాష్ సమక్షంలో, వార్డు ఇన్‌చార్జి యూనిట్ ఇన్‌చార్జి, బూత్ ఇన్‌చార్జి దొమ్మలపాటి విజయలక్ష్మి, వార్డు వైస్ ప్రెసిడెంట్ కాదా శ్రీను ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో మహిళలు తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరితో పాటు మాజీ కౌన్సిలర్ పలివెల సీతామహాలక్ష్మి, జగదీష్ తదితరులు కూడా పార్టీలో చేరారు. ఈ కార్యక్రమాన్ని వార్డు కమిటీ, యూనిట్ ఇన్‌చార్జిలు సమన్వయంతో నిర్వహించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సమతుల్యతకు ఏనుగులు కీలకం : ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ బిఎస్.పద్మజ





**కాకినాడ,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** ప్రపంచ ఏనుగుల దినోత్సవం--2026 ఆగస్టు 12 సందర్భంగా కాకినాడ జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ వివేకానంద పార్కు గ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ సృజనాత్మక పోటీలు నిర్వహించారు. ఏనుగులను రక్షించండి - అడవిని రక్షించండి - భవిష్యత్తును కాపాడండి అనే సందేశంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 27 పాఠశాల నుంచి 255 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఏనుగుల సంరక్షణ పోస్టర్ పోటీ, ఏనుగు మాస్కు తయారీ పోటీ,ఏనుగులపై క్విజ్ పోటీ నిర్వహించారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను ప్రదర్శిస్తూ ఏనుగుల జీవన విధానం, ఆవాసాల పరిరక్షణ, అడవుల ప్రాధాన్యత, ఏనుగులు ఎదుర్కొంటున్న ముప్పులు, మానవ--ఏనుగు సహజీవనం వంటి అంశాలపై తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా ఫారెస్టు రేంజ్ ఆఫీసర్ బి.ఎస్ పద్మజ మాట్లాడుతూ ఏనుగులు అడవుల పర్యావరణ సమతుల్యతలో కీలక పాత్ర పోషిస్తాయని,వాటి సంరక్షణకు బాల్యంలోనే విద్యార్థుల్లో అవగాహన కల్పించడం అవసరమని అన్నారు.జిల్లా సైన్స్ అధికారి కేసరి శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రకృతి ప్రేమ,జీవ వైవిధ్య పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రంథాలయ పరిపాలన అధికారి ఎం.శ్రీనివాసరావు, అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ ఎస్.వీరభద్రరావు, మహేశ్వరరావు,ఫారెస్టు బీట్ ఆఫీసర్ డి.జగదీష్,వన్యప్రాణి జీవశాస్త్రవేత్త డి.మహేష్ బాబు,ఉపాధ్యాయులు ఐ. భారతి,గోపాలకృష్ణ, చిన్నబాబు,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలకు 120 రోజుల శిక్షణ

## -చిన్నారుల సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి



**హనుమాన్‌జంక్షన్,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలకు 120 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రమైన బాపులపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. శిక్షణను రెండు దశల్లో, మూడు రోజుల చొప్పున నిర్వహిస్తున్నారు. ఈ నెల 22, 24, 25 తేదీల్లోనూ శిక్షణ కార్యక్రమాలు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు నాణ్యమైన సేవలు అందించడంతో పాటు వారి అవసరాలు, సమస్యలను గుర్తించి తగిన పరిష్కారం చూపేలా కార్యకర్తలకు అవగాహన కల్పించడమే శిక్షణ ప్రధాన ఉద్దేశమని సీడీపీవో జీ. మంగమ్మ తెలిపారు. శిక్షణలో ప్రారంభ బాల్య సంరక్షణ--విద్య (ECCE) ప్రాముఖ్యత, చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ఎదుగుదల--అభివృద్ధిని పరిశీలించడం, ఆరోగ్య పరిరక్షణ, ప్రీ-స్కూల్ కార్యక్రమాల నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. 0--6 సంవత్సరాల వయస్సు గల చిన్నారులకు అవసరమైన సేవలను సమర్థవంతంగా అందించేలా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నట్లు ఐసీడీఎస్ అధికారులు తెలిపారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యతో పాటు వారి మానసిక, శారీరక, సామాజిక అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించేలా శిక్షణ కొనసాగుతోంది. 120 రోజుల కోర్సు పూర్తయ్యే నాటికి అంగన్‌వాడీ కేంద్రాల సేవలను మరింత సమర్థవంతంగా నిర్వహించేలా కార్యకర్తలను తీర్చిదిద్దడమే లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో జడ్పీహెచ్ పాఠశాల హెచ్ఎం ఎం. శ్రీనివాస్, డాక్టర్ డి. దుర్గారావు, కె. సుజ్ఞానం, సూపర్‌వైజర్లు కె. శాంతిశిరీష, కె. సుమిత్ర, ఎం. ఝాన్సీ, కె. రజిత తదితరులు పాల్గొన్నారు. బాపులపాడు మండలానికి చెందిన సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# అర్తమూరులో ఎం.ఎల్.ఎ కృష్ణ ప్రసాద్ తో కలిసి డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించిన మంత్రి వాసంశెట్టి సురేష్...



**కృత్తివెన్ను,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** అర్తమూరులో రెండేళ్ల నమ్మకం సంక్షేమ విజయాలు ప్రజా పాలన... ఇంటింటికీ అభివృద్ధి కార్యక్రమం పెడన నియోజకవర్గం బంటుమిల్లి మండలం లో మంగళవారం అర్తమూరు గ్రామంలో నిర్వహించిన "రెండేళ్ల నమ్మకం సంక్షేమ విజయాలు ప్రజా పాలన... ఇంటింటికీ అభివృద్ధి కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఇన్ చార్జ్ మంత్రివర్యులు వాసం శెట్టి సుభాష్ పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి గత రెండేళ్లలో కూటమి ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలను వివరించి, ప్రభుత్వ విజయాలను ప్రజలతో పంచుకోవడం జరిగింది. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అభివృద్ధే ధ్యేయంగా పరిపాలన కొనసాగుతోంది. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు చేరేలా కృషి చేస్తున్నాము. రైతులు మహిళలు యువత విద్యార్థులు వృద్ధులు కార్మికులు సహా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూరేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నాము. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు తాగునీరు విద్య వైద్యం విద్యుత్ వ్యవసాయం తదితర రంగాల్లో గణనీయమైన పురోగతి సాధిస్తున్నాము. బంటుమిల్లి మండలంలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టడంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు ప్రతి అర్హుడికి అందేలా చర్యలు తీసుకుంటున్నాము. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చాము. ఇంటింటి ప్రచార కార్యక్రమంలో భాగంగా కూటమి ప్రభుత్వం రెండేళ్లలో సాధించిన విజయాలు అమలు చేసిన సంక్షేమ పథకాలు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజలకు అందజేసి ప్రభుత్వ పనితీరును వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు మహిళలు, యువత మరియు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

# టైలాండ్ ఏరియా భూములకు సాగునీటి సరఫరాలో తొలి ప్రాధాన్యత ఇవ్వండి

## ప్రభుత్వానికి సూచించిన మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్



**పెడన,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** పెడన బందరు అవనిగడ్డ కైకలూరు నియోజకవర్గ శివారు భూములకు సాగునీరు సరఫరాలో తొలి ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ బూరగడ్డ వేదవ్యాస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం నాడు పత్రికా ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ అదును దాటిపోతున్నా సాగునీటి కొరత రైతులను వెంటాడుతు ఒదన్నారు. ఇప్పటికే నాట్లు పూర్తి కావాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ చాలా ప్రాంతాల్లో అపరిస్థితి లేదన్నారు.ప్రస్తుతం పట్టిసీమ ద్వారా సాగునీరు అందించే ప్రయత్నం జరుగుతుంది గనుక ముందుగా శివారు భూములకు నీరు అందె విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ మంత్రిని కోరారు. ఎగువ భూములకు సాగునీరు ఇబ్బంది పెద్దగా ఉండదని దిగువ ప్రాంత రైతులకు ఎప్పుడూ నీటి ఎద్దడి వెంటాడుతూనే ఉంటుందని వివరించారు. ఈ నియోజకవర్గాలలో వరి తప్ప ప్రత్యామ్నాయ పంటలకు అవకాశం లేదని అన్నారు.టైలాండ్ ఏరియాకు సాగునీరు అందే విధంగా ఇరిగేషన్ శాఖ మంత్రి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. తాను శాసనసభ్యంగా ఉన్నప్పుడు ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో అన్ని శాఖలను సమన్వయ పరచి ప్రత్యేక చర్యలు చేపట్టి సాగునీరు అందించానని గుర్తు చేశారు. గతంలో పట్టిసీమ నిర్మాణం జరిపినపుడు ముఖ్యమంత్రి మంత్రి చంద్రబాబు ను అవహేళన చేసిన వైసీపీ నాయకులు అది పనిచేస్తున్న తీరు చూసి ఇప్పటి కయినా బుద్ధి తెచ్చుకోవాలని అన్నారు. ఇప్పటి ఎల్ నినో ప్రభావం వల్ల తీవ్ర వర్షాభావం ఏర్పడిన నేపథ్యంలో రైతులను పట్టిసీమే ఆదుకుందన్నారు. ఈ విషయములో ముఖ్యమంత్రి చంద్రబాబును అభినందించక తప్పదని వ్యాస్ అభిప్రాయపడ్డారు. పట్టిసీమ నిర్మాణం ముఖ్యమంత్రి ముందు చూపుకు నిదర్శనమని ఈ ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు. చూపుకు నిదర్శనమని ఈ ఘనత చంద్రబాబు నాయుడు కే దక్కుతుందన్నారు.

# అధికారంలో ఉన్నప్పుడు వైసీపీ నాయకులకు రైతులు గుర్తుకు రాలేదా - టీడీపీ సీనియర్ నాయుకులు పిన్నెంటి

**కృత్తివెన్ను,ఆగష్టు 11 (వార్తాప్రభ) :** అధికారం ఉన్నప్పుడు వైసీపీ నాయకులకు రైతులు గుర్తుకు రాలేదా అని టిడిపి సినియర్ నాయకులు పిన్నింటి రత్తయ్య మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు ఇప్పుడు ముసలి కన్నీరు కార్చిన రైతులు నమ్మే పరిస్థితి లేదు అని మిమ్మల్ని నమ్మి రాజధాని కోసం భూములిచ్చిన రైతులు ధర్నా చేసినప్పుడు మీరేం అయ్యారు. అధికారంలో ఉన్నప్పుడు రైతుల పట్టాదారు పాసు పుస్తకాలపై మీ బొమ్మలు వేసుకుని శునకానందం పొందినది మర్చిపోయారా, కోట్లాది రూపాయలు ప్రజల డబ్బులు ఖర్చు చేసి సరిహద్దు రాళ్లపై మీ ఫొటోలు వేసుకున్నది మర్చిపోయారా. మీ పాలనలో పెడన రూరల్ మండలం కరోనా వల్ల అశ్రువులు కోల్పోయిన ఒక జడ్జి మాతృమూర్తి తమ వ్యవసాయ భూమిని లాక్కొవద్దని, వైసీపీ నాయకుల దౌర్జన్యం పై రోజుల తరబడి పొలంలో యేండ్రుమ్ డబ్బాతో కూర్చుని ఏడ్చింది అప్పుడు మీరేమై పోయారు. మీరు అధికారంలో ఉండగా కంచడం గ్రామంలో మీ వైసీపీ నాయకుడు తనకున్న సొసైటీ పదవిని అడ్డుపెట్టుకుని, రైతులకు తెలియకుండా వాళ్ళ భూమి కాయితాలు నకళ్ళు పెట్టి లోన్లు తెచ్చుకున్న విషయం తెలుసుకుని, గ్రామంలో రైతుల పోరాటానికి మీరు మద్దతు తెలిపారా. గూడూరు మండలం తుమ్మలపాలెం గ్రామంలో పిల్లల చదువుల కోసం విజయవాడ లో తాత్కాలిక నివాసం ఏర్పాటు చేసుకున్న ఓ కుటుంబం వ్యవసాయ భూమిలో మినుము పంటను ధ్వంసం చేసి మరి పగలు రాత్రి టిప్పర్ లు పెట్టి మీ నాయకులు మట్టి అమ్ముకుంటుంటే..... అధికారుల చుట్టూ తిరిగి తిరిగి కళ్ళు వాచేలా ఏడ్చినా ఆకుటుంబానికి మీరు అండగా నిలబడి తొలకాలు ఆపించారా.... ఏ వీళ్లంతా రైతులు కాదా అప్పుడు మీరు అధికారంలోనే ఉన్నారుగా ఎందుకు వీళ్ళ తరపున దీక్షలు చెయ్యలేదు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ పదవి తీసుకున్నాక మిమ్మల్ని పెడన ఇంచార్జ్ చేసే వరకు ఈ మధ్య రెండున్నర సంవత్సరాలలో ఎన్ని పనులు జిల్లా పరిషత్ నిధులతో పెడన నియోజకవర్గంలో చేశారు మీరు. మీరు అధికారంలో ఉండగా కృత్తివెన్ను మండలంలో అ వడగండ్ల వానలు పడి, చేతికి వచ్చిన పంట మొత్తం నాశనం అయ్యి రైతులు యిబ్బంది పడుతుంటే, అప్పటి కలెక్టర్, మంత్రి పేర్ని నాని,మీ ఏం ఎల్ ఏ జోగి రమేష్ వచ్చి ఏరియల్( ఫీల్డ్) విజిట్ చేసి రైతులను ఆదుకుంటాం, అన్ని రాసుకుంటున్నాం అని పెద్ద ఊక దంపుడు ఉపన్యాసం యిచ్చారు, ఆ నిధులు ఏమయ్యాయి. ఒక్క రైతును ఆదుకోకుండా వచ్చిన ఫండ్ ఏం చేశారు.... అప్పుడు మీరు జడ్పీ చైర్ పర్సన్ కదా మీరైనా రైతుల



నిధుల గురించి ఎందుకు నోరు తెరవలేదు, మీకు ఇంచార్జ్ వచ్చేవరకు మండలంలో రైతులని ఎందుకు కలవలేదు. మీ శిబిరాల్లో పదిమంది నిరుద్యోగ చదువుకున్న యువత గాని, పదిమంది రైతులు గాని కూర్చొనప్పుడే అవి అట్టర్ ప్లాప్ అయ్యాయి మీరా మళ్ళీ దీక్ష చేస్తామని మాకు అల్టిమెటం యిచ్చేది. ప్రక్రుతి కరుణించక ప్రపంచం గడ గడ లాడి పోతుంటే ఎవరైనా తలవంచాల్సిందే ఇలాంటి పరిస్తితిలు వస్తాయని మా అధినాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు గారు ముందు చూపుతో ఆనాడే పట్టిసీమ ప్రాజెక్టు నిర్మించటం జరిగింది అదే ఈరోజు మనకు జీవనాదారం లేకుంటే మన పరిస్తితి ఊహించుకోలేని పరిస్తితి ఇంత వర్షాభావ పరిస్తితి ఉన్నప్పటికి పట్టిసీమ ద్వారా శివారు వరకు నీరు అందించకలుగుతున్నాం (2014,2019) లో పోలవరం పనులు డెబ్బై ఒకటి శాతం పూర్తైనా 2019 లో ఒక్క ఛాన్స్ అని ప్రజలను నమ్మించి పోలవరం ధ్వంసం చేసారు అదే పోలవరం పూర్తైనట్లైతే ఈరోజున రైతులకు ఈ పరిస్తితి వచ్చేది కాదు ఈ దీక్షలు కేవలం మీ పార్టీ ఉనికి కోసం అని ప్రజలు అందరికి తెలుసు, మీరు అధికారంలో ఉన్నప్పుడు ప్రాజెక్టుల్లో నీరు ఉన్నా కూడా రైతులకు నీరు అందించలేని పరిస్తితి మీది ఇప్పుడు ప్రపంచం మొత్తం సూపర్ ఎల్ నినో తో తీవ్ర వర్షాభావ పరిస్తితి తో సతమతమౌతుంటే రాజకీయ లబ్ది కోసం దొంగ దీక్షలు ఎందుకో అందుకే ఎన్ని దీక్షలు చేసిన, వ్రతాలు చేసిన, పూజలు చేసిన మీ ఒక్క ఛాన్స్ అయిపోయింది. మీకు మళ్ళీ జీవితంలో అధికారం రాదు.. మా నాయకుడు రాజకీయ ప్రస్థానం ముగిసిపోయిందని అని పెద్ద, పెద్ద స్టేట్మెంట్ లు మీరిస్తుంటే.... మీ సొంత మండలంలో నుండి వైసీపీ నాయకులు భారీగా మా పార్టీలో చేరుతున్నారు. అది మా నాయకుడు మీద ఉన్న అపారమైన నమ్మకం , సిట్టింగ్ శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ రాజకీయ చాణుక్యం..... ఇంతకు 2029లో మీకు సీటు ఉంటుందో మళ్ళీ పక్కన పెడతారో అది చూసుకోండి మీరు చరిత్రహీనులు కాకుండా చూసుకోండి తర్వాత ఉత్తర కుమార ప్రగల్బాలు పలకొచ్చు అని కృత్తివెన్ను మండల టీడీపీ సీనియర్ నాయకులు పిన్నెంటి రత్తయ్య వైసీపీ నాయకులకు ఘుటైనా కౌంటర్ పంపారు.చివరిగా అందరికి నా మనవి మనమంతా ఒకటే ఆశిద్దాం మంచి వర్షాలు పడాలని ఆశిద్దాం.రైతులందరూ బాగుండాలని భగవంతుణ్ణి కోరుకుందాం రైతులతో రాజకీయాలు వద్దండి.అని ఆగ్రహం వ్యక్తం చేశారు

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188